

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 01 అక్టోబరు 2021 సంపుటి : 03 సంచిక : 53 పేజీలు : 4 వెల : రూ 3-00


## ప్రతి జిల్లాకు ఒక పీజీ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్

ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ సెప్టెంబర్ 30 ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల లేదా ఒక పీజీ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్ ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాజస్థాన్‌లో గురువారం నాలుగు, బన్‌స్వారా, సిరోహి, హనుమాన్‌ఘర్, దౌసా జిల్లాల్లో కొత్త మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన చేశారు. వీడియో కాన్‌రెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఆరోగ్య సంరక్షణా చర్యలపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జైపూర్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ టెక్నాలజీ కాలేజీకి కూడా మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రదాని మాట్లాడుతూ ఇటీవల ఆయుష్మాన్ భారత్ డిజిటిల్ మిషన్ ఆరోగ్య సేవలను ప్రారంభించామని, ఆ సేవలను దేశమంతా విస్తరించామన్నారు. హాస్పిటళ్లు, ల్యాబ్‌లు, ఫార్మసీలన్నింటినీ ఒక క్లిక్‌తో విజిట్ చేయవచ్చు అని తెలిపారు. డిజిటల్ హెల్త్ మిషన్‌తో రోగుల మెడికల్ డాక్యుమెంట్లు సురక్షితంగా ఉంచవచ్చు అని ప్రధాని తెలిపారు. దేశంలోని ఆరోగ్య రంగాన్ని మార్చేందుకు జాతీయ ఆరోగ్య విధానాన్ని అవలంబిస్తున్నట్లు ఆయన చెప్పారు. కరోనా మహమ్మారి ప్రపంచ దేశాలకు ఆరోగ్య రంగ అవసరాలను గుర్తు చేసిందన్నారు. ప్రతి దేశం ఆ సంక్షోభాన్ని తమదైన రీతిలో ఎదుర్కొన్నట్లు చెప్పారు. మహమ్మారి వేళ భారత తన శక్తిని, ఆత్మరక్షణను పెంచుకుందన్నారు. రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోట్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. తనపై నమ్మకం ఉ ంచినందుకు థ్యాంక్స్ చెబుతున్నానని అన్నారు. ఇద్దరమూ భిన్నమైన పార్టీలకు చెందినవాళ్లమని, ఐడియాలజీలు భిన్నమైనవని, కానీ ప్రజాస్వామ్యంలో ఉన్న శక్తి ఇదే అని మోదీ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం గెహ్లోట్ కోరిన నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ రకంగా రియాక్ట్ అయ్యారు.

## బద్వేల్ ఉప ఎన్నికకు పార్టీ ఇన్‌ఛార్జిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



తాడేపల్లి: బద్వేల్ ఉప ఎన్నికపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తాడేపల్లిలో క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. దివంగత వెంకటసుబ్బయ్యగారి భార్య దాసరి సుధ కూడా డాక్టరేనని, తమ పార్టీ తరఫు నుంచి ఆమెను అభ్యర్థిగా నిలబెడుతున్నామన్నారు.

బద్వేల్ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా డాక్టర్ దాసరి సుధ

2019లో కంటే ఎక్కువ మెజార్టీతో డాక్టర్ సుధను గెలిపించాలి

ప్రతి సామాజిక వర్గాన్ని కలుపుకుపోవాలి

మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం జగన్ నిర్దేశం

బద్వేల్ నియోజకవర్గ బాధ్యతలన్నీ సమావేశానికి వచ్చిన వారందరి మీద ఉన్నాయన్నారు. నామినేషన్ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని పేర్కొన్నారు. 2019లో దాదాపు 44వేలకుపైగా ఓట్ల మెజార్టీ వచ్చిందని సీఎం జగన్ గుర్తు చేశారు. గతంలో వెంకసుబ్బయ్యకు వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ డాక్టర్ సుధకి రావాలని తెలిపారు. ఎక్కడా అతి విశ్వాసం ఉండకూడదని, కష్టపడి ప్రజల ఆమోదాన్ని పొందాలని పేర్కొన్నారు. 2019లో 77శాతం ఓటింగ్ జరిగిందని, ఓటింగ్ శాతం పెరగాలని సూచించారు. అందరూ ఓట్లు వేసేలా ఓటర్లను ప్రోత్సహించాలని సీఎం జగన్ తెలిపారు. ప్రతి సామాజిక వర్గాన్ని కలుపుకుపోవాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రతి మండలం కూడా బాధ్యులకు అప్పగించాలని, గ్రామస్థాయి నాయకులతో కలిపి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఒక్కో ఇంటికి కనీసం మూడు నాలుగు సార్లు వెళ్లి.. వారిని అభ్యర్థించాలని సీఎం జగన్ అన్నారు. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసేలా వారిని చైతన్యపరచాలన్నారు. నెలరోజులపాటు నాయకులు తమ సమయాన్ని కేటాయించి ఎన్నికపై దృష్టిపెట్టాలని తెలిపారు. బద్వేల్ ఉప ఎన్నికకు పార్టీ ఇంఛార్జిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉంటారని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం నుంచి పార్టీ తరఫున కార్యక్రమాలు మొదలుపెట్టాలని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఎలాంటి మేలు జరిగిందో తెలియజేయాలని మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం నిర్దేశించారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి (మైనార్టీ వ్యవహారాలు) అంజాద్ బాషా, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, పౌరసరఫరాలశాఖ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు (నాని), ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. కాగా బద్వేలు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసిన విషయం విదితమే. అక్టోబర్ 1 న ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ నెల 8 తేదీ నామినేషన్ల ప్రక్రియకు చివరి తేదీగా నిర్ణయించారు. 11న నామినేషన్ల పరిశీలన ఉండగా 13న ఉపసంహారణకు గడువు నిర్ణయించారు. అక్టోబర్ 30న పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 2న ఓట్ల లెక్కింపు ఉంటుంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకటసుబ్బయ్య అనారోగ్యంతో ఈ ఏడాది మార్చి 28 న మృతి చెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో దివంగత డాక్టర్ వెంకటసుబ్బయ్య సతీమణి డాక్టర్ దాసరి సుధను పార్టీ అధిష్టానం బద్వేలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఎంపిక చేసింది.

## ఏపీలో కొత్తగా 1,010 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 58,054 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 1,010 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. 24 గంటల్లో కరోనా బారిన పడి 13 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 14,176 కు చేరింది. ఒకరోజులో 1,149 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,89,391 మంది ఏపీలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ గురువారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ప్రస్తుతం 11,503కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 20,50,324 కు చేరింది. ఏపీలో ఇప్పటివరకు 2,82,93,704 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 20,24,645 మంది కరోనా నుంచి కోలుకున్నారు.




## రైతుల ఆందోళనపై కేంద్రానికి సుప్రీం చివాట్లు

న్యూఢిల్లీ : రైతులను ఆందోళన విషయంలో కేంద్రం, హర్యానా ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు చివాట్లు పెట్టింది. రోడ్ల దిగ్బంధనంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం విచారించింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రహదారులపై నిరసనలు ఎలా చేపడతారని ప్రశ్నించింది. జాతీయ రహదారులను దిగ్బంధించడం సమస్యకు పరిష్కారం కాదని పేర్కొంది. నిర్దేశించిన ప్రాంతాల్లోనే ఆందోళనలు, నిరసనలు చేపట్టాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. జ్యుడీషియల్ ఫోరం, పార్లమెంటరీ చర్చలతోనే పరిష్కారం లభిస్తుందని పేర్కొందికేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. సమస్య పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ నియమించామని, చర్చలకు నిరసనకారులు నిరాకరించారని తెలిపారు. దీనిపై కోర్టు స్పందిస్తూ కోర్టులు సూచించిన వాటిని మీరు అమలు చేయాల్సి పేర్కొంది. అయితే ఈ కేసులో ఎవరైనా పార్టీ కావాలని మీరు కోరుకుంటే.. పిటిషన్ దాఖలు చేయాలని చెప్పింది. ఈ మేరకు రైతులను ప్రతివాదులుగా చేర్చాలని ధర్మాసనానికి విజ్ఞప్తి చేయగా.. ఇందుకు సంబంధించి పిటిషన్ దాఖలు చేయాలని ధర్మాసనం కేంద్రాన్ని ఆదేశించింది. అంతకు ముందు హర్యానా ప్రభుత్వం సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. హైవేపై ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేసేందుకు నిరసన తెలుపుతున్న రైతులను ఒప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పేర్కొంది. బహిరంగ ప్రదేశాల్లో ఆందోళన సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ప్యానెల్‌ను రైతులు కలువలేదని హర్యానా సర్కారు సుప్రీం కోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. నోయిడాకు చెందిన మోనికా అగర్వాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. రైతుల ఆందోళనతో నోయిడా ? ఢిల్లీని కలిపే రహదారులు మూతపడ్డాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్లు తెరవాలని పిటిషన్‌లో కోరారు.



## ఈ ఎన్నిక మాకు నల్లేరు మీద నడక: డీసీ గోవిందరెడ్డి

మాజీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వెల్లడి

తాడేపల్లి: వైఎస్సార్ కుటుంబానికి మద్దతుగా బద్వేల్ నియోజకవర్గం నిలిచిందని మాజీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తెలిపారు. డాక్టర్ వెంకటసుబ్బయ్య మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైందని తెలిపారు. ఈ ఎన్నిక మాకు నల్లేరు మీద నడక అని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సమావేశమైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'దివంగత వెంకటసుబ్బయ్య సతీమణి డాక్టర్ సుధను సీఎం జగన్ అభ్యర్థిగా ప్రకటించారు. భారీ మెజారిటీతో డాక్టర్ సుధ గెలుస్తారు. దాని కోసం మేమంతా కృషి చేస్తాం. ప్రతిపక్ష పార్టీ పోటీ చేయకపోవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ టీడీపీ ఆలోచన ఏవిధంగా ఉందో తెలియదు' అని గోవిందరెడ్డి వెల్లడించారు. 'ఆ రోజే ముఖ్యమంత్రి జగన్ రాజకీయాల్లోకి రావాలని నన్ను కోరారు. ఆయన నన్ను అభ్యర్థిగా ప్రకటించినందుకు ధన్యవాదాలు. సీఎం వైఎస్ జగన్ చేసిన అభివృద్ధి మమ్మల్ని భారీ మెజారిటీతో గెలిపిస్తుంది' అని అభ్యర్థి దాసరి సుధ తెలిపారు.



## పేర్నినాని, పోసానిపై నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేయాలి: అనిత

విశాఖ: డాక్టర్ సుధాకర్ మృతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డే కారణమని, ఆయనను ప్రథమ ముద్దాయిగా చేర్చి చార్జ్ షీట్ ఓపెన్ చేయాలని టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత డిమాండ్ చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అధికార పార్టీ వేధింపులు తట్టుకోలేకే డాక్టర్ సుధాకర్ మానసిక వేదనకు గురయ్యారన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం వైసీపీ నేతలు మహిళల పేర్లు వాడుకోవడం సిగ్గుచేటన్నారు. మంత్రి పేర్నినాని, పోసాని కృష్ణమురళి మాటలు జుగుప్సాకరంగా ఉన్నాయని మండిపడ్డారు. వారిద్దరిపై నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతల భాష చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అనిత అన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ గురించి మాట్లాడుతున్నవారు రేపు మాపైనా మాట్లాడతారని, మహిళలను వైసీపీ నేతలు తిడుతుంటే ముఖ్యమంత్రికి సంగీత విభావరి వింటున్నట్టుందా? అని ప్రశ్నించారు. గ్రామ సింహాలకు అచ్చుపోసి బయటకు వదిలారా?.. దిశా చట్టం అంటూ గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి ఏం సమాధానం చెప్తారని నిలదీశారు. అధికార పార్టీ నేతలు నోటిని అదుపులో పెట్టుకోకపోతే బడితపూజ తప్పదని వంగలపూడి అనిత హెచ్చరించారు.

## పవన్ కల్యాణ్‌పై ప్రజలకు పూర్తి క్లారిటీ ఉంది: హోంమంత్రి సుచరిత



గుంటూరు: జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎప్పుడు ఎక్కడుంటాడో తెలియని పరిస్థితి ఉ ందని ఏపీ హోంమంత్రి మేకతోటి సుచరిత విమర్శించారు. పవన్ మాట్లాడే భాష ఎలా ఉందో ఒకసారి ఆయనే ఆలోచించుకోవాలని హితవు పలికారు. పవన్ కల్యాణ్ తోలు తీస్తాను అంటున్నారని, తోలు తీయించుకోవడానికి ఎవరు రెడీగా ఉంటారని వ్యంగ్యంగా విమర్శించారు. ఆయన రెండు స్థానాల్లో నిలబడితే ప్రజలు రెండు చోట్లా తిరస్కరించారని ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో పవన్ ఎన్ని చోట్ల నిలబడతారో, ఆయన్ను అంగీకరిస్తారో లేదో ప్రజలే నిర్ణయిస్తారన్నారు. ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేనకు వచ్చిన ఒకటి, రెండు సీట్లు కలుపుకొని రెండు పార్టీలు ఎంపీపీ పదవులు ఎలా పంచుకున్నారో అందరికీ తెలుసని హోంమంత్రి ఎద్దేవా చేశారు. జనసేన, తెలుగుదేశం పార్టీ కలిసి ఉన్నాయని అక్కడే అర్థమైపోతుందని దుయ్యబట్టారు. ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారని, పవన్ నిలకడలేని వ్యక్తి అని ఆయన మాటల్లోనే అర్థమవుతుందన్నారు. ఒకసారి లెఫ్టిస్టు అంటాడు, మరోసారి బీజేపీతో చేతులు కలుపుతాడు, ఇంకోసారి టీడీపీతో వెళ్తాడని విమర్శించారు. పవన్ కల్యాణ్ పట్ల ప్రజలకు పూర్తి క్లారిటీ ఉందని ఈ సందర్భంగా సుచరిత పేర్కొన్నారు. తమ పాలన ఎలా ఉందో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తీర్పు ద్వారా అర్థమవుతుందన్నారు. అధికారంలోకి రావాలంటే పార్టీ విధి విధానాన్ని ప్రజలకు చెప్పాలని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తారో చెప్పి అధికారంలోకి వచ్చారని సుచరిత గుర్తు చేశారు.

## ప్రజాప్రతినిధుల కోర్టులో వైఎస్ విజయమ్మ, షర్మిలకు ఊరట

హైదరాబాద్: ప్రజాప్రతినిధుల కోర్టులో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, విజయమ్మకు ఊరట లభించింది. అనుమతులు లేకుండా పరకాలలో సభ నిర్వహించి.. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని 2012లో విజయమ్మ, షర్మిలపై కేసు నమోదయ్యింది. ఈ క్రమంలో గురువారం ప్రజాప్రతినిధుల కోర్టు షర్మిల, విజయమ్మపై నమోదైన కేసును కొట్టేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2012లో జరిగిన ఉప ఎన్నికల సమయంలో పరకాలలో ముందస్తు అనుమతి లేకుండా రోడ్డుపై ఎన్నికల కార్యక్రమం నిర్వహించారని విజయమ్మ, షర్మిలపై కేసు నమోదయ్యింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని 2012లోనే పరకాల పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసు నమోదు చేశారు. తాజాగా ప్రజాప్రతినిధుల కోర్టు ఈ కేసును కొట్టేసింది.



## డెంగ్యూ వ్యాక్సిన్ కోసం ట్రయల్స్ నిర్వహిస్తున్నాం: ఐసీఎంఆర్




న్యూఢిల్లీ: డెంగ్యూ వ్యాక్సిన్‌కు సంబంధించి మరింత విస్తృతంగా ట్రయల్స్ నిర్వహించనున్నట్లు ఐసీఎంఆర్ డైరక్టర్ జనరల్ డాక్టర్ బల్‌రామ్ భార్గవ్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డెంగ్యూ వ్యాక్సిన్ చాలా ముఖ్యమైందని, కొన్ని డెంగ్యూ స్ట్రెయిన్లపై ప్రస్తుతం ఇండియాలో అధ్యయనం సాగుతోందని, అయితే ఆ కంపెనీలు చాలా వరకు విదేశాల్లో తొలి దశ ట్రయల్స్ చేశాయని, ఇండియాలో ఎక్కువ స్థాయిలో ట్రయల్స్ నిర్వహించాలని భావిస్తున్నట్లు ఐసీఎంఆర్ చీఫ్ తెలిపారు. ఇక కోవాగ్జిన్‌కు డబ్ల్యూహెచ్‌వో అనుమతి గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థకు కోవాగ్జిన్ డేటాను పూర్తిగా సమర్పించినట్లు తెలిపారు. ఆ డేటాను డబ్ల్యూహెచ్‌వో పరిశీలిస్తోందన్నారు. త్వరలోనే కోవాగ్జిన్‌కు ఎమర్జెన్సీ అనుమతిపై డబ్ల్యూహెచ్‌వో నిర్ణయం తీసుకుంటుందని డాక్టర్ బల్‌రామ్ భార్గవ్ తెలిపారు. దేశంలోని ప్రజలందరికీ రెండు డోసుల టీకా ఇవ్వడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రస్తుత దశలో బూస్టర్ డోసు గురించి ఆలోచించడం లేదని ఆయన తెలిపారు. పండుగ సీజన్ సమీపించిందని, ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటించాలని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్ భూషన్ తెలిపారు. సామాజిక దూరాన్ని పాటించాలన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 01 అక్టోబరు 2021

## మహిళలపై ఆగని దాడులు

లేడిపిల్ల ఒంటరిగా ఉంటే తోడేళ్లుపైనపడి చంపి తింటాయి. ఇక్కడ తోడేళ్లకు ఆకలే జ్ఞానం. బాలికలు, యువతులపై సాగుతున్న లైంగికదాడులు, ఆపై హత్యలు, నిందితులకు శిక్షలు పడకుండా రక్షించుకొస్తున్న వ్యవస్థల దౌష్ట్యం తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి. పసి కందుల నుంచి పండు ముసలి వరకు స్త్రీలపై జరుగుతున్న అసంఖ్యాక దారుణాలు సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. "గుండెలపై గాయాలు, మెదడుపై దెబ్బలు/ చర్మమంతా వాతలు, చితికిపోయిన శరీరం/ అరవడానికి గొంతు పెగలదు/ ఇరుగు పొరుగులు నుంచుని చూస్తూ ఉంటారు/ సహాయం కోసం ఎంత ఏడ్చినా/ అక్కడ ఎవరూ లేరు" కొన్ని దశాబ్దాల పూర్వం, నీనా నెహ్రూ రాసిన కవిత ఇప్పుడు గుర్తుకొస్తున్నది. కాదు కాదు సమాజాన్ని ప్రశ్నిస్తున్నది.కేవలం ఆహారం కోసం జరిగే పోరాటంలో ఒక జంతువుకు ఇంకో జంతువు బలవుతుంది. కాని అడవిలో జంతువులకు, సమాజంలో మనుషులకు చాలా తేడా ఉండాలి కదా! జంతువులకు లేని జ్ఞానం మనుషులకుండాలి! వాటికిలేని జ్ఞానం మనుషులకుండాలి. ఏది మంచో, ఏది చెడో విచక్షణ ఉ ంటుంది. కాని మనిషికి అన్నీ తెలిసినా కొన్ని సందర్భాలలో కొందరు మృగానికన్నా ఘోరంగా తయారవుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా మహిళ అయితే చాలు కబళిస్తున్నారు. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఆరేండ్ల చిన్నారి మీద పొరుగునే ఉండే ఒక దుర్మార్గుడు లైంగిక దాడి చేసి, హత్య చేశాడంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్ధంచేసుకోవచ్చు. ఇక మన మీడియా ఒక సినిమా హీరో యాక్సిడెంట్‌కు ఇచ్చిన ప్రాధాన్యత ఈ అరాచక, అమానవీయ ఘటనకు ఇవ్వకపోవడం దాని నైజాన్నీ మరోసారి తేటతెల్లం చేస్తోంది.మహిళలకు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, రోడ్లు, రైళ్ళు, పనిప్రదేశాలు.. ఎక్కడా భద్రత లేకుండా పోయింది. గొంతు పిసికి, బ్లేడుతో చీల్చి, కత్తితో కోసి, గొడ్డలితో నరికి, చున్నీతో ఉరేసి, యాసిడ్‌ను కుమ్మరించి, పెట్రోల్ చల్లి తగలబెట్టడం వంటివి ఈ దుర్యోధన దుశ్యసన దుర్నీతి లోకంలో రోజువారి సంఘటనలుగా మారిపోతుంటే.. ఈ విశాల సమాజానికి, వారి భద్రతకు పూచీపడాల్సిన వ్యవస్థలకు ఈ జీవించే హక్కునే హరించి వేస్తున్న దృశ్యాలు కనపడడంలేదా? ఘటనలు జరిగినప్పుడు కొద్ది రోజులు సంచలన వార్తగా ఉండి ఆ తర్వాత పాతబడి అందరూ మరిచి పోయే సంఘటనగా మాత్రమే ఘాతుక చర్య ఎందుకు మిగిలిపోతోంది? ఎందుకని సమాజం బలంగా స్పందించడంలేదు?ఏవరు నేరస్తులు? అనేది మనందరం వేసుకొవాల్సిన ప్రశ్న.స్త్రీలపై ఈ పైశాచిక కృత్యాలకు దోహదం చేస్తున్నవేమిటి? ఒక వైపు భూస్వామ్య వ్యవస్థ తాలూకు అదుపు, ఆధిపత్యం కొనసాగుతూ ఉండడం, మరోవైపు పెట్టుబడిదారీ వ్యవస్థ అందించిన విష సంస్కృతి దాడిని నియంత్రించలేకపోవడం. ఎలక్ట్రానిక్ ప్రసార సాధనాలు, డబ్బు, సెక్స్, అధికారాన్ని గ్లామరైజ్ చేస్తున్నాయి. ఆనందానికి అవే మూల హేతువులని ప్రచారం చేస్తున్నాయి. స్త్రీలపై తమ అధికారాన్ని స్థిరీకరించుకోవడానికి, తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి, పురుషులు లైంగిక దాడులకు పాల్పడటానికి ఇది ప్రేరణగా నిలుస్తుండం ఒక కారణం. స్త్రీలను కేవలం మానవ సంపదను ఉత్పత్తి చేసే యంత్రంగా భావించే పురుషులు స్త్రీలపై తమకు సహజంగానే హక్కు ఉన్నదనే భ్రమలో ఉంటారు. ఫలితంగా మహిళలపై హింస, లైంగిక దాడులు వ్యవస్థీకృతమవుతుండటంతో మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలున్నా బాధితులకు న్యాయం జరగడం లేదు. ఇది అడుగడుగునా రుజువవుతూనే ఉంది. నిర్భయ ఘటన నుంచి చేసిన చట్టాల వలన కలిగిన ప్రయోజనాలు ఏమిటి? అవే సక్రమంగా జరిగి ఉ ంటే మొన్న హత్రాస్ ఘటన, ఆ తరువాత జరిగిన దిశ ఘటన, నిన్న రాష్ట్ర నడిబొడ్డున చైత్ర ఘటనలు జరిగి ఉండేవా? అనేది ప్రభుత్వాలు ప్రశ్నించుకోవాలి.ఆయా ఘటనల్లో ఉరిశిక్షలు, ఎన్‌కౌంటర్లే వీటికి పరిష్కారం అయితే.. మరోసారి ఈ దారుణాలు చోటుచేసుకునేవి కావు. కానీ, ఇవి నిత్యకృత్యం అయ్యాయి అంటే చేయాల్సింది కొత్తకొత్త చట్టాలు కాదు. వ్యవస్థలో చైతన్యం కల్గించడం. విద్యా సంస్థలలో వీటిపై అవగాహన కల్గించడం చేయాలి. మోడీ ప్రభుత్వానికి దేశాన్ని కాషాయీకరించే తాపత్రయమే తప్ప పురుషులలోని పితృస్వామ్య భావజాల చెత్తను ఊడ్చి పారేయాలన్న ఆలోచన కాని, చిత్తశుద్ధి కాని ఏకోశానా లేవు? ఆరు నెలల పసిగుడ్డు నుండి తొంభై ఏండ్ల వద్ధురాలి వరకు లైంగిక దాడులకు గురవుతుంటే.. మహిళలు ధరించే దుస్తులే ఈ లైంగిక దాడులకు కారణమనే దుష్ప్రచారం ఏలినవారి అనుచరగణం దేశ వ్యాప్తంగా చేస్తున్నారు. అశ్లీల సినిమాలను, టీవీ కార్యక్రమాలను అనుమతిస్తూ, ఇంటర్‌నెట్‌లో అశ్లీలసైట్లను నిషేధించకుండా జరుగుతున్న పరిణామాలకు మహిళలను బాధ్యులను చేయడం పాలక వర్గాలలోని పితృస్వామ్య భావజాలానికి నిదర్శనం. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను గాలికి వదిలి పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్నాయి. మహిళలపై హింసకు, లైంగిక దాడులకు మూలాలు వ్యవస్థలోనే ఉన్నాయని గుర్తించి నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించుకోవాలి

# పోటీయా.. సేఫ్ ఎగ్జిటా...

కడప, సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)ద్వేల్ ఉపఎన్నికల్లో వైసీపీ విపక్షాలకు ఓ ఆఫర్ ఇచ్చింది. సంప్రదాయాలను గౌరవిస్తూ బద్వేలులో పోటీకి దిగకుంటే మంచిదన్నది ఆ ఆఫర్ సారాంశం. ముందే అభ్యర్థిని ప్రకటించిన టీడీపీ.. ఆ ఆఫర్‌ను స్వీకరించి పోటీ, ప్రచారం జంఝాటాలు లేకుండా గౌరవంగా తప్పుకొంటుందా? లేక తిరుపతిలాగే సై కొడుతుందా?అనారోగ్యంతో ఎమ్మెల్యే వెంకటసుబ్బయ్య మృతి చెందడంతో కడప జిల్లా బద్వేలులో ఉపఎన్నిక అనివార్యమైంది. అక్టోబర్ 30న ఇక్కడ ఉపఎన్నిక నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. బద్వేల్ ఉపపోరుపై ఇప్పటి వరకు పెద్దగా చడీచప్పుడు లేదు. రాష్ట్రంలో వైసీపీ బలంగా ఉండటంతో విపక్షపార్టీలు అక్కడ పెద్దగా దృష్టి పెట్టిందీ లేదు. పైగా ఇది సీఎం జగన్ సొంత జిల్లాలో జరుగుతున్న ఉపఎన్నిక. 2019 ఎన్నికల్లో బద్వేల్‌లో వైసీపీకి 44 వేల ఓట్ల మెజారిటీ దక్కింది.ప్రస్తుత ఉపఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే వెంకట సుబ్బయ్య భార్య సుధ వైసీపీ నుంచి బరిలో దిగుతున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన ఓబుళాపురం రాజశేఖరే మరోసారి టీడీపీ నుంచి పోటీ చేస్తున్నారు. బీజేపీ-జనసేన, కాంగ్రెస్ పోటీ చేస్తాయో లేదో ఇంకా చెప్పలేదు. సంప్రదాయాలను అనుసరించి బద్వేల్‌లో పోటీ లేకపోతే బాగుంటుందని వైసీపీ అభిప్రాయపడింది. కానీ.. టీడీపీ అభ్యర్థిని ప్రకటించడంతో పోటీ అనివార్యంలా కనిపిస్తోంది. నామినేషన్ల దాఖలకు ఇంకా సమయంలో ఉండటంతో ఆలోగా టీడీపీ మనసు మార్చుకుంటుందా లేదా అన్నది ఒక చర్చ. టీడీపీ విత్ డ్రా అయితే మిగతా పక్షాల మాటేమిటి?2019 జనరల్ ఎలక్షన్స్ తర్వాత ఏపీలో తిరుపతి లోక్‌సభకు ఉపఎన్నిక జరిగింది. వైసీపీ ఎంపీ బల్లి దుర్గాప్రసాద్ అకాల మరణంతో బైఎలక్షన్ వచ్చింది. తిరుపతిలో ఏ పక్షమూ సంప్రదాయాలను పాటించలేదు. వైసీపీ, టీడీపీ, బీజేపీ-జనసేన ఉమ్మడిగా, కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ పడ్డారు. ఆ బైఎలక్షన్‌లో వైసీపీ గెలిచింది. అయితే వైసీపీ అనుకున్నంత మోజారిటీ రాలేదు. టీడీపీకి కూడా ఓట్లు గణనీయంగానే పోలయ్యాయి. అప్పుడే సంప్రదాయాలను పట్టించుకోని టీడీపీ, బీజేపీలు ఇప్పుడు బద్వేలు ఉపపోరులో పట్టించుకుంటాయా? అసలే ఏపీలో వైసీపీ, టీడీపీ మధ్య రాజకీయం ఉప్పు నిప్పులా ఉంది. ప్రభుత్వంపై అసంతృప్తి పెరిగిందని టీడీపీ, బీజేపీ ప్రచారం చేస్తున్నాయి. మొన్నా మధ్య అయితే టీడీపీ నేతలు అసెంబ్లీ రద్దు- మధ్యంతర ఎన్నికలకు డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపఎన్నిక బరి నుంచి విపక్షాలు అంత తేలిగ్గా తప్పుకొంటాయా?. అయితే ఎంత పోరాడినా విపక్షాలకు గెలుపు సాధ్యమా అనే సందేహాలు ఉన్నాయి. వైసీపీ ఇచ్చిన ఆఫర్‌ను పట్టుకుని గౌరవంగా బరి నుంచి తప్పుకుంటాయా లేక సై అంటాయో చూడాలి. బద్వేల్‌లో గతంలో మూడు దఫాలు టీడీపీ నెగ్గిన సందర్భాలు ఉన్నాయి.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ బాగా దెబ్బతింది. పంచాయతీ, మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో వైసీపీదే హవా. ఇప్పుడు కాదూ కూడదని బద్వేలులో టీడీపీకి పోటీకి సిద్ధపడితే.. వైసీపీ ఉపఎన్నికపై మరింత ఫోకస్ పెడుతుంది. 2019లో ఇక్కడ టీడీపీకి వచ్చిన 50 వేల ఓట్లకు గండికొట్టే ప్రయత్నం చేయొచ్చు. ఉ పపోరులో గౌరవప్రదమైన ఓట్లు రాకపోతే టీడీపీ శ్రేణులు ఇంకా డీలా పడే అవకాశం ఉంది. అది టీడీపీకే నష్టం. అందుకే అలాంటి ప్రయోగాలకు పోకుండా.. కేడర్‌లో ధైర్యం సన్నగిల్లకుండా.. అధికారపార్టీ ఇచ్చిన ఆఫర్‌తో సేఫ్ ఎగ్జిట్‌కు తెలుగుదేశం మొగ్గు చూపుతుందో లేదో చూడాలి. అలాగే తిరుపతిలో చావుదెబ్బతిన్న బీజేపీ- జనసేన కూటమి.. కాంగ్రెస్ పార్టీలు ఏం చేస్తాయో చూడాలి.

# ఒంగోలు జీజీహెచ్,, న్యూ రికార్డ్

ఒంగోలు, సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)రాష్ట్రంలోనే తొలిసారిగా 100 పడకల ఫ్యాబ్రికేటెడ్ మెటీరియల్ ఆస్పత్రిని నిర్మించారు. ఒంగోలులో రికార్డు స్థాయిలో 30 రోజుల్లో జీజీహెచ్ ఆవరణలో నిర్మించారు. ఇండో?అమెరికన్ ఫౌండేషన్ సహకారంతో నిర్మిస్తున్న ఈ ఆస్పత్రి కోసం రూ. 3.50 కోట్ల వ్యయం చేస్తున్నారు. ఆస్పత్రి పనులు చివరి దశకు చేరుకున్నాయి. వారం పదిరోజుల్లో దీన్ని ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టారు. మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ జరిగింది. ఇది వినియోగంలోకి వచ్చిన తర్వాత 10 నుంచి 15 ఏళ్ల వరకు ఎలాంటి ఆటంకం లేకుండా వీటి నిర్మాణాలు ఉ ంటాయని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు.కరోనా థర్డ్ వేవ్ వస్తుంది. ఆస్పత్రుల్లో బెడ్లు సరిపోకపోతే ఏం చేయాలి. ఇలాంటి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం తక్కువ ఖర్చుత.. అతి తక్కువ సమయంలో ఆస్పత్రులు నిర్మించడం.. ఇలాంటి ఫీట్‌ను చేసి చూపించేందుకు ఇండో?అమెరికన్ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. రాష్ట్రంలో అలాంటి మాడ్యులర్ ఆస్పత్రిని రికార్డు స్థాయిలో కేవలం నెలరోజుల వ్యవధిలోనే నిర్మించేందుకు ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిని ఎంచుకుంది. అందుకు గాను ఇండో ? అమెరికన్ ఫౌండేషన్ రూ. 3.50 కోట్లు కేటాయించింది.ఒంగోలులో రాష్ట్రంలోనే తొలిసారిగా 100 పడకల ఫ్యాబ్రికేటెడ్ మెటీరియల్ ఆస్పత్రిని నిర్మించారు. జీజీహెచ్ ఆవరణలో ఆస్పత్రి పనులు చివరి దశకు చేరుకున్నాయి. వారం పదిరోజుల్లో దీన్ని ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఆస్పత్రిని పూర్తిగా కోవిడ్ కేసులు చూసేలా వైద్యాధికారులు చర్యలు చేపట్టారు. కోవిడ్ థర్డ్ వేవ్ హెచ్చరికలు వస్తున్న నేపథ్యంలో ఈ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురానున్నారు. మొత్తం 11 బ్లాక్‌లను ఏర్పాటు చేశారు. ఒక బ్లాక్ ఓపీకి, మరొక బ్లాక్ డ్యూటీ డాక్టర్స్ ఉండేందుకు కేటాయించగా, మిగిలిన 9 బ్లాక్‌లను కోవిడ్ బాధితులకు చికిత్స అందించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇందులో 8 ఐసీయూ పడకలు ఉండగా, మిగిలినవన్నీ నాన్ ఐసీయూ కింద ఆక్సిజన్ పడకలతో సిద్ధం చేస్తున్నారుఇక్కడ బ్లాక్‌లోనే రోగులకు వసతులు సమకూర్చడం విశేషం. ఒక్కో బ్లాక్‌లో 13 మంది వైద్య సేవలు పొందేలా వాటిని డిజైన్ చేశారు. ప్రతి పడక వద్ద సీలింగ్ ఫ్యాన్ ఉంటుంది. అందులోనే బాత్‌రూమ్స్, టాయిలెట్స్‌ను అమర్చారు. జీజీహెచ్ తరఫున సిమెంట్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేశారు. విద్యుత్, నీటి సౌకర్యం కల్పించారు. ఇక మిగిలినదంతా ఇండో?అమెరికన్ ఫౌండేషనే చూసుకుంటుంది. ఈ ఆసుపత్రి వినియోగంలోకి వచ్చిన తర్వాత 10 నుంచి 15 ఏళ్ల వరకు ఎలాంటి ఆటంకం లేకుండా వీటి నిర్మాణాలు చెక్కుచెదర కుండా ఉంటాయని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు.ఈ ఆస్పత్రి వల్ల జిల్లా ప్రజలకు ఉపయోగం కలుగుతుంది. కోవిడ్ మొదటి దశలో జీజీహెచ్‌లోని అన్ని పడకలనూ దానికే కేటాయించారు. ప్రస్తుతం సెకండ్, థర్డ్ ఫ్లోర్లు కోవిడ్ బాధితులకు కేటాయించారు. కోవిడ్ బాధితులు ఉండటంతో సాధారణ రోగులు భయపడుతున్నారు. 100 పడకల ఆస్పత్రి వినియోగంలోకి వచ్చిన వెంటనే జీజీహెచ్‌లోని కోవిడ్ బాధితులను ఇక్కడికి తరలించి చికిత్స అందిస్తారు. కోవిడ్ పూర్తిగా తగ్గుముఖం పట్టిన తర్వాత ఆ 100 పడకలను నాన్ కోవిడ్ కిందకు మార్చి వైద్య సేవలు అందేలా చేస్తామని రిమ్స్ సూపరింటెండెంట్ శ్రీరాములు తెలిపారు? రాష్ట్రంలోనే తొలిసారిగా నిర్మిస్తున్న 100 పడకల ఫ్యాబ్రికేటెడ్ మెటీరియల్ ఆస్పత్రి కోసం ఒంగోలును ఎంచుకోవడం ఆనందంగా ఉందని, ఇండో ? అమెరికన్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు.

# అనంతపురం పై బీజేపీ దృష్టి

అనంతపురం, సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)రాయలసీమ జిల్లాల్లో కీలకమైన అనంతపురం పై బీజేపీ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రముఖులతో మంతనాలు సాగిస్తోంది. జాతీయ పార్టీలకే భవిష్యత్తు ఉ ందన్న ప్రచారంతో బేరసారాలు సాగిస్తోంది. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తోన్న పక్క రాష్ట్రానికి చెందిన నేతలు ఇప్పటికే జిల్లాలో పలు నియోజకవర్గాల నేతలతో మంతనాలు సాగిస్తున్నట్లు సమాచారం. బీజేపీ లోకి చేరడానికి ఆయా పార్టీల నేతలు లాభనష్టాలపై బేరీజు వేసుకంటున్నట్లు సమాచారం. రాబోవు ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీని పటిష్టం చేయాలన్న లక్ష్యంతో బీజేపీ పావులు కదుపుతోందన్నది స్పష్టమవుతోంది. అనంతలో ఏం జరుగుతోంది. కమలానికి ఏఏ నేతలు ఆకర్షితులవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎలాగైనా పాగా వెయ్యాలని రకరకాల ఎత్తులు వేస్తున్న భారతీయ జనతా పార్టీ, జిల్లాల వారీగా స్ట్రాటజీలు అప్లై చేస్తోంది. కర్ణాటకలో అధికారంలో వుండటంతో, దాని సరిహద్దు జిల్లాలపై దృష్టిపెట్టింది. అనంతపురంలో ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టింది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి సారించిన ఆ పార్టీనేతలు, జిల్లాలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలపై గాలం వేస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఓ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యేతో కమలం పార్టీ నేతలు సుదీర్ఘంగా మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి రావడంతో టీడీపీలో ఉన్న కొందరు ప్రముఖుల చూపు బీజేపీపై పడింది. అధికార పార్టీ నుంచి ముప్పు పొంచి ఉందని గ్రహించిన పలువురు, కాషాయ కండువా కప్పుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, వైసీపీ నేత వజ్రభాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకుడు దేవానంద్ సహా పలువురు గులాబీ గూడికి చేరారు. క్షేత్రస్థాయిలో వారి అనుయాయులు, ఇతర పార్టీల్లో గ్రామాల్లో కీలకంగా ఉన్న నేతలను, తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. తాజాగా ఆ పార్టీ పెద్దలు అనంతలో మాజీ, తాజా ఎమ్మెల్యేలపై దృష్టి సారించారు. అధికార పార్టీ కక్ష సాధింపులకు పాల్పడుతోందన్న ఆరోపణలపై, ఇప్పటికే పలువురు నేతలు పార్టీ మారడానికి సన్నద్ధమైన నేపథ్యంలో, సదరు మాజీ, బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని సమాచారం. ముహూర్తం చూసుకుని త్వరలోనే పార్టీ మారడం ఖాయమని ఆయన అనుయాయులు చెబుతున్నారు. ముఖ్యంగా అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారనున్నాయని, పలువురు ప్రముఖులు తమ పార్టీలోకి వస్తున్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఓ మాజీ ఎమ్మెల్యే అధికారపార్టీ ఒత్తిడి భరించలేక ఇప్పటికే పార్టీ మారడానికి సిద్ధమయ్యారని జిల్లాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ముందు నుంచి ఆయన పార్టీ మారుతారని ప్రచారం జరుగుతున్నా, ఇటీవల బీజేపీ అధిష్టానం నుంచి వచ్చిన దూత, సదరు నేతతో సుదీర్ఘంగా మంతనాలు సాగించినట్లు తెలుస్తోంది. మొత్తానికి కర్ణాటక నుంచి కాషాయ గాలి వీస్తున్న సరిహద్దు నియోజకవర్గాలను మొదట ఒడిసిపట్టాలన్నది కాషాయ స్ట్రాటజీగా అర్థమవుతోంది. చూడాలి కమలం గాలానికి ఏపార్టీ నేతలు, ఎందరు ఆకర్షితులవుతారో, బీజేపీ బలోపేతానికి, ఆ పార్టీ చేపట్టిన ఆపరేషన్ కమల్ ఏమేరకు సఫలమవుతుందో

# ఎంపీలు వర్సెస్ ఎమ్మెల్యేలు

కర్నూలు, సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై?ఎస్ జగన్ పార్టీపై దృష్టిపెట్టినట్లే కన్పిస్తుంది. ఆయన ఇన్నాళ్లూ ప్రభుత్వం, పాలన, సంక్షేమం వంటి అంశాలపైనే ప్రధానంగా దృష్టి పెట్టారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తుండటంతో పార్టీని కూడా గాడిన పెట్టాలని జగన్ నిర్ణయించుకున్నట్లుంది. పార్టీలో నెలకొన్న విభేదాలను జగన్ ఇంతవరకూ పట్టించుకోలేదు. ఇన్ ఛార్జులకే విభేదాల పరిష్కారం బాధ్యతలను అప్పగించారు.అయితే జగన్ ఎన్నికల మూడ్ లోకి వెళ్లినట్లే కన్పిస్తుంది. వచ్చే ఏడాది ప్రశాంత్ కిషోర్ టీం కూడా రంగంలోకి దిగుతుంది. అభ్యర్థుల ఎంపిక, ఎమ్మెల్యేల పనితీరు, ప్రజల్లో ప్రభుత్వం పట్ల నెలకొన్న అభిప్రాయాన్ని పీకే టీం ద్వారా తెలుసుకోవాలని నిర్ణయించారు. అయితే ఈలోపే తాను కొంత ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని జగన్ భావిస్తున్నారు. అందులో భాగంగానే జగన్ పార్లమెంటు సభ్యులతో సమావేశమవ్వాలని నిర్ణయించారు.పార్లమెంటు సభ్యులకు, ఎమ్మెల్యేలకు మధ్య పొసగడం లేదు. గత కొంత కాలంగా అధిక శాతం మంది పార్లమెంటు సభ్యులు ఇన్ యాక్టివ్ గా ఉన్నారు. ఒంగోలు, నెల్లూరు, విశాఖ, నరసరావుపేట, అనంతపురం, హిందూపురం, కర్నూలు, నంద్యాల వంటి పార్లమెంటు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలతో ఎంపీలకు మధ్య విభేదాలున్నాయి. నియోజకవర్గాల్లో పర్యటనలకు కూడా ఎంపీలను ఎమ్మెల్యేలు అనుమతించడం లేదు. వీటికి ఫుల్ స్టాప్ పెట్టాలని జగన్ నిర్ణయించారు.దీంతో పాటు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎంపీ ల్యాడ్స్ ఖర్చుపై కూడా జగన్ ఆరా తీసే అవకాశముంది. ఇక రెండున్నరేళ్లుగా జగన్ ఎంపీలతో పెద్దగా కలసింది లేదు. పార్లమెంటు సమావేశాలకు ముందు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు తప్ప వారి సాదకబాధకాలను తెలుసుకోలేదు. పార్లమెంటు సభ్యులు కూడా ఈ అవకాశం కోసమే ఎదురు చూస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఎంపీల సమీక్ష సమావేశం పార్టీని గాడిన పెట్టడానికేనని తెలుస్తోంది. మొత్తం మీద జగన్ సుదీర్ఘకాలం తర్వాత ఎంపీలతో సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

## మళ్లీ పని ప్రారంభించిన పీకే

విజయవాడ, సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మరోసారి విజయం సాధించాలనుకుంటున్నారు. తాను చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వ్యూహాలు కూడా అవసరం అని ఆయన భావిస్తున్నారు. అందుకే ప్రశాంత్ కిషోర్ టీంను రెండేళ్ల ముందుగానే రంగంలోకి దింపాలని నిర్ణయించుకున్నారు. చివరి రెండేళ్లు ప్రభుత్వానికి, అధికార పార్టీకి కీలకం. ప్రజల మూడ్ ను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు పీకే టీం చేత సర్వేలు చేయించాలని నిర్ణయించారు.సర్వేలు కూడా కేవలం బ్రాడ్ గా కాకుండా నియోజకవర్గాల వారీగా చేయాలని జగన్ నిర్ణయించారంటున్నారు. ఐఐటీకి చెందిన విద్యార్థులతో పీకే టీం మరి కొద్ది నెలల్లోనే సర్వే పనులను ప్రారంభిస్తుంది. శాంపిల్స్ కూడా ప్రతి సర్వేలో ఎక్కువ సేకరించాలని జగన్ నిర్ణయించారంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యేలపై కూడా సర్వే చేయించాలని జగన్ నిర్ణయించారు.ప్రశాంత్ కిషోర్ టీం గత ఎన్నికల్లో మాదిరి ఈసారి కూడా ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను ఇస్తుందంటున్నారు. అయితే జగన్ ఈ విషయంలో కొంత పట్టువిడుపుగా ఉంటారని చెబుతున్నారు. ఎమ్మెల్యే పనితీరు మరీ తక్కువగా ఉ ండి, ప్రజల్లో అసంతృప్తి ఎక్కువగా ఉన్నవారిని మాత్రం పక్కన పెట్టి, సరిచేసుకునే స్థాయిలో పనితీరు ఉంటే వారిని కంటిన్యూ చేస్తారంటున్నారు. ప్రశాంత్ కిషోర్ టీంలోని ముఖ్యమైన సభ్యుడు ఇప్పటికే విశాఖపట్నంలో పనిని ప్రారంభించారని కూడా అంటున్నారు.దీంతో పాటు గత ఎన్నికల్లో ఓటమి పాలయిన నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా సర్వే నిర్వహించనున్నారని తెలిసింది. ఇక్కడ అభ్యర్థులను గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయిన వారిని తిరిగి పోటీ చేయించాలా? లేక కొత్త నేతలను అక్కడ పోటీకి దింపాలా? అన్న దానిపై కూడా సర్వే నిర్వహించనున్నారు. జగన్ జిల్లాల పర్యటనలు ప్రారంభమయిన తర్వాత అక్కడ కూడా సర్వే లు చేయించాలని డిసైడ్ అయ్యారు. మొత్తం మీద పీకే టీం ఇప్పటికే ఏపీలో పని ప్రారంభిచిందనే అంటున్నారు.

## గుంటూరు జిల్లాల్లో వారికి కష్టమేనట

గుంటూరు, సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)ఏపీలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు అవుతోంది. అంటే సగం పాలన పూర్తయ్యింది. ఈ సగం పాలనలో ఎమ్మెల్యేల పనితీరు ఎలా ? ఉందనేదానిపై రకరకాల సర్వేలు, విశ్లేషణలు బయటకు వస్తున్నాయి. అటు సీఎం జగన్ సైతం తమ ఎమ్మెల్యేల పనితీరుపై ఇప్పటికే అంతర్గతంగా సర్వేలు చేయించుకుంటున్నారు. ఈ సర్వేల రిపోర్టులు కూడా కొంత వరకు లీక్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే రాజధాని అమరావతి ఉన్న గుంటూరు జిల్లాలో రాజధాని వికేంద్రీకరణ అంశం వచ్చే ఎన్నికల్లో బాగా ప్రభావం చూపనుందని పలు సర్వేలు ఇప్పటికే స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో నడుస్తోన్న పొలిటికల్ ట్రెండ్స్ ప్రకారం వైసీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు తీవ్ర వ్యతిరేకతతో కొట్టుమిట్టాడుతున్నారు.వీరిలో కొందరికి 2024 ఎన్నికల్లో ఛాన్స్ లేదని అటు సొంత పార్టీ నేతలతో పాటు ఇటు ప్రజల్లోనూ చర్చలు నడుస్తున్నాయి. జిల్లాలో తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి ఇదే లాస్ట్ ఛాన్స్ అంటున్నారు. రాజధాని మార్పుతో అక్కడ వైసీపీపై తీవ్ర వ్యతిరేకత ఉంది. దీనికి తోడు ఎమ్మెల్యే శ్రీదేవి నోటి దురుసుతనం, అటు సొంత పార్టీ నేతలకు ఆమె టార్గెట్ కావడం మైనస్ అయ్యింది. ఇక మంగళగిరిలో కూడా రాజధాని మార్పు ప్రభావం ఎక్కువుగా ఉంది. దీనికి తోడు అక్కడ ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి రెండు సార్లు గెలిచినా ఉపయోగం లేదన్న భావన ఎక్కువుగా ఉ ండడంతో పాటు లోకేష్‌ను ఓడించామన్న సానుభూతి అక్కడ ప్రజల్లో ఉంది. లోకేష్ కూడా ఓడినా నియోజకవర్గాన్ని, అక్కడ కేడర్‌ను వదలకపోవడం ఆయనకు ప్లస్ కానుంది.ఇక ప్రత్తిపాడులో హోం మంత్రి సుచరితకు ఈ సారి కష్టమే అంటున్నారు. ఆమెపై పెద్దగా వివాదాలు లేకపోయినా నియోజకవర్గాన్ని, అక్కడ పార్టీని పట్టించుకోకుండా.. కొందరి చేతుల్లో పెట్టేయడంతో పాటు రాజధాని ఎఫెక్ట్ ఎక్కువుగా ఉండడం సుచరితను దెబ్బకొట్టనుంది. ఇక జిల్లాలో వైసీపీ ఓడిపోయే సీట్లలో ఫస్ట్ ఈ సారి పొన్నూరే ఉంటుందని అంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే కిలారు రోశయ్యపై పార్టీ వర్గాల్లోనే తీవ్ర వ్యతిరేకత ఉంది. గత ఎన్నికల్లో ప్రభంజనంలోనే స్వల్ప మెజార్టీతో గెలిచిన రోశయ్య అన్‌ఫిట్ అని స్థానిక పార్టీ కేడర్ చెపుతోంది.ఇక ప్రచారార్భాటంలో ఎప్పుడూ ముందుండే చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజనీకి ఈ సారి కష్టమే అంటున్నారు. ఆమె ప్రచారంలో ముందు ఉండడం.. సీనియర్ నేత మర్రి రాజశేఖర్‌ను , ఆయన వర్గాన్ని పూర్తిగా పక్కన పెట్టేయడం లాంటి అంశాలు ఆమెకు పెద్ద ఎదురు దెబ్బలు కానున్నాయి. వేమూరులో మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబుపై ఎక్కువ సానుభూతి ఉంది. పైగా మేరుగ నాగార్జునపై అవినీతి ఆరోపణలతో పాటు ఆయన అంచనాలు అందుకోలేకపోయారనే అంటున్నారు. ఇక పార్టీ మారిన గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరికి కూడా నెక్స్ టిక్కెట్ వస్తుందో లేదో ? తెలియదు.. వచ్చినా ఆయన గెలవడనే అంటున్నారు. వినుకొండలో బ్రహ్మనాయుడు కోట్లకు అధిపతి అయినా ఆయనపై అవినీతి ఆరోపణలు రావడం, వైసీపీలో గ్రూపుల గోల ఆయన్ను ఈసారి ఓడించేస్తాయంటున్నారు.

## పవన్ కు సపోర్ట్ గా మారిపోయిన ... మరో వర్గం

ఏలూరు, సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)దయం నుంచి ఒక వర్గం మీడియా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఫుల్లుగా ఫోకస్ చేస్తుంది. విజయవాడలో జరుగుతున్న పార్టీ సమావేశంలో కీలక పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయంటూ ఊదరగొడుతున్నారు. ప్రభుత్వంపై పోరాటానికి పవన్ కల్యాణ్ యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నారని, ఈ సమావేశంలో ఖరారు చేస్తున్నారంటూ చెవులు అదిరిపోయేలా లైవ్ అప్ డేట్స్ ఇస్తున్నారు. కాపు సామాజికవర్గం మొత్తం పవన్ కు అండగా నిలబడిందని మైకుల్లో హోరెత్తిస్తున్నారు.నిజానికి పవన్ కల్యాణ్ సినిమాల వ్యవహారం పక్కన పెడితే రాజకీయాల్లో ఆయన వ్యవహారశైలి ఎవరికీ తెలియంది కాదు. పవన్ కల్యాణ్ జనసేన పార్టీ పెట్టి ఏడేళ్లవుతుంది. ఈ ఏడేళ్లలో ఆయన చేసిందేమిటి? ఆయన పర్యటనలేమిటి? ఆయన కార్యాచరణ ఏమిటి? అన్నది అందరూ చూస్తూనే ఉన్నారు. ఏనాడూ ఒక అంశంపై జనసేనాని పోరాటం చేసిందేమీ లేదు. అప్పుడెప్పుడో ఉద్దానం సమస్యపై ఆయన పోరాటం మూడు రోజులు సాగింది.ఆ తర్వాత మామూలే. 2019 ఎన్నికలకు ముందు కూడా పవన్ కల్యాణ? పార్టీని బలోపేతం చేసిందేమీ లేదు. మండల స్థాయిలో కూడా పార్టీ జెండాను తీసుకెళ్లలేకపోయారు. ఫలితాలు 2019లో చూశాం. ఒక్క సీటుతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సొంత సామాజికవర్గం బలంగా ఉన్న జిల్లాల్లోనూ పవన్ కల్యాణ్ ప్రభావం చూపలేకపోయారు. ఇక ఈయన పోరాటం గురించి చెప్పాలంటే? అమరావతి రాజధాని రైతుల వద్దకు వెళ్లారు. వారితో పెరుగన్నం తిన్నారు. రాజధాని కోసం అండగా ఉంటానని మాట ఇచ్చారు. బీజేపీతో కలసి పాదయాత్ర చేస్తానని చెప్పారు.ఆ తర్వాత ఆ ఊసే మర్చిపోయారు. రాజధాని విషయంపై బీజేపీ కేంద్ర పెద్దలతో కనీసం పవన్ కల్యాణ్ మాట్లాడే ప్రయత్నం చేయలేదని రైతులు గుర్రుగా ఉన్నారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరిస్తున్నా, తాను పోటీ చేసి ఓటమి పాలయిన గాజువాక నియోజకవర్గం పరిధిలో ఉన్నా అక్కడకు వెళ్లి కార్మికులకు మద్దతు తెలిపింది లేదు. తడవకోసారి బయటకు వచ్చి హల్ చల్ చేసి తిరిగి హైదరాబాద్ కు వెళ్లడం పవన్ కల్యాణ్ కు మామూలేనని వైసీపీ నేతలు కామెంట్స్ చేస్తున్నారు. పవన్ పోరాటం పెద్ద కామెడీ అని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు.

# మిల్లుల్లో మూలుగుతున్న బియ్యం



విజయనగరం, సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలి... ప్రతి గింజకు సకాలంలో బిల్లుల చెల్లింపు జరపాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే, మిల్లర్లు, అధికారుల వైఫల్యం వల్ల రబీ ధాన్యం బిల్లులు సకాలంలో అందక రైతులు ఆందో ళన చెందుతున్నారు. దీనిపై మంత్రి స్వయంగా జోక్యం చేసుకుని బిల్లులు చెల్లింపునకు సత్వరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో అధికారులు చర్యలు ప్రారంభించారు. కొద్ది రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తామని చెబుతున్నారు. రబీలో కొనుగోలు చేసినట్లు అధికారులు చూపుతు న్న ధాన్యం, సీఎంఆర్ విషయం పక్కన పెడితే మిల్లుల్లో ఉన్న రైతుల ధాన్యంపై సమస్య తలెత్తింది. జిల్లాలో అనేక మంది రైతులకు చెందిన 5,400 మెట్రిక్ టన్నులు ధాన్యం మిల్లుల్లో ఉన్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రంలో వీటిని నమోదు చేసి మిల్లులకు పంపించారు. మిల్లర్లు మాత్రం వాటిని తీసుకున్నట్లు చూపడం లేదు. దీంతో ఆయా రైతులకు చెల్లించాల్సిన సుమారు రూ. 8.81 కోట్లు బిల్లులు చెల్లించలేదు. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. నిబంధనలు ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం అక్కడ సిబ్బంది నమోదు చేసి మిల్లుల కు పంపించాలి. మిల్లర్లు వాటిని తీసుకున్నట్టు ఆన్‌లైన్‌లో ఓకే చేస్తే రైతులకు బిల్లులు రెండు రోజుల్లో పడిపోతాయి. రబీలో కొనుగోలు చేసిన ధాన్యం జిల్లాలోని 77 మిల్లులకు తరలించారు. ఇందులో 52 మిల్లులకు తరలించిన ధాన్యం మిల్లర్లు తీసుకున్నట్టు చూపడంతో బిల్లులు కూడా రైతుల ఖాతాల్లో పడిపోయాయి. కానీ 25 మిల్లులకు తరలించిన 5,400 మెట్రిక్ టన్నుల ధాన్యం పెండింగ్‌లోనే ఉన్నాయి. మిల్లర్లు వాటిని తీసుకున్న చూపడంలేదు. ఆ మిల్లర్లు ఇచ్చిన బ్యాంకు గ్యారంటీ మేరకు ఇప్పటికే వారికి ధాన్యం ఇచ్చారు. వాటిని మరపట్టి ఇస్తే మిగతా ధాన్యం తీసుకునే పరిస్థితి ఉంది. అయితే, ఇప్పటికే ఆయా మిల్లర్లు 5వేల మెట్రిక్ టన్నులు ధాన్యానికి సంబంధించి బియ్యం ఇవ్వాల్సి ఉంది. కొత్తగా ఈధాన్యం తీసుకోలేని పరిస్థితి. అయితే, అదనంగా బ్యాంకు గ్యారంటీ ఇస్తే ఆమేరకు 1:4 నిష్పత్తిలో ధాన్యం తీసుకునే పరిస్థితి ఉంటుంది. కానీ ఆపని కూడా మిల్లర్లు చేయడం లేదు. దీంతో ఆ మిల్లులకు చేరినా మిల్లర్లు ఓకే చేయకపోవడంతో బిల్లుల చెల్లింపు జరగని పరిస్థితి తలెత్తింది. ధాన్యం బిల్లుల చెల్లింపు విషయంలో అధికారులు వైఫల్యం కూడా ఉంది. బ్యాంకు గ్యారంటీ పరిశీలించకుండా మిల్లులకు అంతకుమించి ధాన్యం పంపించారు. వాస్తవానికి కొనుగోలు పక్రియ లోటుపాట్లపై జాగ్రత్త వహించాల్సిన అధికారులు.. రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై భారం పడేసి చోద్యం చూశారు. దీంతో మిల్లులకు ధాన్యం చేరి అక్కడ మూడు నాలుగు నెలలుగా మూలుగుతున్నా రైతులకు మాత్రం బిల్లులు అందలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈవిషయం చివరకు జిల్లాకు చెందిన సీనియర్ మంత్రి, రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన అధికారులను పిలిపించి మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ విషయంపై జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులకు సూచించినట్లు సమాచారం. దీంతో ఇటీవల విజెలెన్స్ ఎస్పీ జిల్లాకు వచ్చి మిల్లర్లు, అధికారులతో సమావేశం పెట్టి వెళ్లారు. మిల్లుల్లో ఉన్న 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి బిల్లులు చెల్లించాలంటే వాటిని స్వీకరించాలని, ఇందుకు గతంలో ఇచ్చిన ధాన్యానికి పెండింగ్‌లో సీఎంఆర్ ఇవ్వాలని, లేకుంటే అదనపు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని ఆదేశించారు. ఇందుకు స్పందించిన మిల్లర్లు పెండింగ్ సీఎంఆర్ వెంటనే ఇచ్చి మిల్లుల్లో ఉన్న ధాన్యం ఆన్‌లైన్‌లో ఓకే చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో సమస్య ఒక కొలిక్కి వచ్చినట్లయింది. .

# నెల్లూరులో 2 రైల్వే బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టాలి

## రైల్వే జీఎంకు ఎంపీ ఆదాల వినతి



నెల్లూరు సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్) నెల్లూరు నగరంలో 2 రైల్వే బ్రిడ్జిలను నిర్మించాలని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రైల్వే జీఎం గజానన్ మాల్యాను కోరారు. విజయవాడలో గురు వారం సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ఉన్న ఎంపీలతో జరిగిన సమావేశంలో ఆదాల ప్రభాకర్ రెడ్డి ఈ మేరకు కోరారు. నెల్లూరు నగర పరిధిలోని రంగనాయకులపేట లెవెల్ క్రాసింగ్ గేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. అదేవిధంగా కొండాయపాలెం లెవెల్ క్రాసింగ్ గేటు వద్ద రైల్ అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని అడిగారు. ఈ ప్రాంతాల్లో స్థానికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందువల్ల సత్వరం వీటిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా బిట్ర గుంటలో రైల్వే పరిశ్రమ పెట్టాలని ప్రతిపాదించారు. బిట్రగుంట రైల్వే స్టేషన్ పరిధిలో ఉ న్న 1600 ఎకరాల ఖాళీ స్థలంలో ఒక పరిశ్రమ ఏర్పాటుకు సిఫార్సు చేయాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అడిగారు. మేము కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మిగతా వ్యవహారాలు నడిపిస్తామని చెప్పారు. సింగరాయకొండ రైల్వే స్టేషన్ తో సహా ముఖ్యమైన స్టేషన్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు ఉండేచోట లిఫ్ట్ లు ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా సీనియర్ సిటీజన్లకు మహిళలకు సౌకర్యం కలుగుతుందని చెప్పారు. నడికుడి– శ్రీకాళహస్తి రైల్వే మార్గం పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు ఇచ్చేందుకు సరైన పరిస్థితులు లేవు. అందువల్ల రైల్వే నిధులతోనే ఈ మార్గాన్ని పూర్తి చేసేందుకు సిఫార్సు చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మేము మాట్లాడుతామని పేర్కొన్నారు. కొడవలూరు మండలం లోని రాజుపాలెం లెవెల్ క్రాసింగ్ గేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్.వి.ఎన్.ఎల్ సంస్థ మూడో రైల్వే లైన్ పనులు చేస్తోందని, ఆ సంస్థకు సామాజిక బాధ్యత కింద నెల్లూరు నగరంలో మూడో రైల్వే లైన్ కు సమాంతరంగా ఉన్న ఖాళీ ఉన్న స్థలాల్లో పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని కూడా జీఎం కు అందజేశారు.

# సామన్య భక్తుల కోసం ఉచిత స్వర్శ దర్శనం

శ్రీశైలం సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్) శ్రీశైలంలో పెద మద్యతరగతి భక్తుల కోసం మల్లికార్జునస్వామివారి ఉచిత స్పర్శ దర్శనం అందుబాటులోకి తెచ్చామని ఈఓ లవన్న వెల్లడించారు. అక్టోబర్ 7 నుంచి సామాన్య భక్తులకు ఫ్రీలైన్ ద్వార ఉచ్చితంగా మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం వుంటుంది. వారంలో 4 రోజులు భక్తులకు ఒక గంటసేపు ఉచితంగా మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం. మంగళవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 2:30 నుండి 3:30 గంటల వరకు ఉ చ్చిత స్పర్శ దర్శనానికి భక్తులను అనుమతిస్తాం. సామాన్య భక్తులకు స్పర్శ దర్శనం కల్పించాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నామని అయన అన్నారు.

# పట్టు సాలె కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి

## పట్టుసాలి సంఘం నాయకులు సుఖ దేవయ్య

నెల్లూరు సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)పట్టు సాలె కులస్తులకు కుల ధ్రువీకరణ కరపత్రాలు మంజూరు చేయాలని నెల్లూరు జిల్లా పట్టు సంఘం నాయకులు సుఖ దేవయ్య విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శాసన సభ వెనుకబడిన సంక్షేమ కమిటి చైర్మన్ జంగా కృష్ణ మూర్తిని ఏ .పీ. టూరిజం హరిత హోటల్ నందు చేనేత కులం పట్టుసాలే అధ్యక్షులు సుఖదేవయ్య పాలెపు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదాదాపుగా అన్ని జిల్లాలలో వున్న పట్టు సాలి కులస్తులు కుల దువికరణ సర్టిఫికెట్లు యివ్వనందున చేనేత శాఖ మొదలుగా అన్ని రకాల అనుమతులలో కులవివక్షకు గురై బాదపడుతున్నది వాస్తవము అని ,దానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పట్టుసాలే కులంతో పాటు సాలె,సాలియాన్ ,సేనాపత్తుల ,తోగాటసాలెలను పద్మసాలేకు వుపకులాలుగా ఉంచడమే ప్రదాన కారణం, దానిని తొలగించి దేశంలోని మిగిలిన అన్ని రాష్ట్రాలు మరయు కేంద్ర పాలిత ప్రాంతాల వలే విడిగా ఉంచాలని, ప్రదాన డిమాండ్లుగా ఉన్నాయన్నారు. ఈ విషయమై అందుకు తగిన నష్టాలు సంభందించిన ఆదార పత్రాలతో ,పరసీలించిన చైర్మన్ స్పందించారు. సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం చూస్తామని ఆయన భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీద మాకు ఎంతో నమ్మకం కలిగిందని తమ విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి ,సహచర మంత్రులు అధికారులు సమిష్టిగా తీసుకుంటున్న మాట తప్పని ఎన్నో విషయాలు మాకు పూర్తి నమ్మకం కలిగించాయని ,తప్పకుండా తగు విదంగా నిర్ణయాలు తీసుకొని పట్టు సాలి కులస్తులకు తగిన న్యాయం చేస్తారని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బడతల ప్రభాకర్ ,గోపాలయ్య ,సంగీతం సుబ్రహ్మణ్యం , బడతల కోటేశ్వరరావు , సూరి సుదాఖర్, దోనేపూడి కోటేశ్వరరావు ,సిద్దిలింగం పట్టాభి, పట్నం సుబ్బారావు, వ.శేషయ్య, కోడూరు శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

# సిఐకి హిజ్రాల ఘన సన్మానం

అనంతపురం దొంగతనం కేసులో మొత్తం సొత్తు రికవరీ చేసిన సి.ఐ కు హిజ్రాలు పూల వాన కురిపించి సన్మానం చేశారు. చోరీకి గురైన తన సొమ్మును మొత్తం ఇప్పించడంతో, తోటి హిజ్రాలతో కలిసి సర్కిల్ ఆఫీసులో సీఐని ఘనంగా సన్మానించారు. అనంతపురంజిల్లా విడపనకల్ గ్రామానికి చెందిన హిజ్రా అనుష్క ఏ హనుమప్పకు చెందిన ఇంటిలో గత నెల 30 వ తేదీన రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి బీరువా, గూట్లో దాచి ఉంచిన 6.5 తులాల బంగారు నగలు అలాగే నగదు 4 లక్షల దొంగలించుకెళ్లారు. ఈ కేసులో ఉరవకొండ సీఐ బీ శేఖర్, కానిస్టేబుల్ అరవింద్ సహకారంతో నిందితుడిని అరెస్ట్ చేసి దొంగలించిన మొత్తము సొత్తు లను రికవరీ చేశారు. ఇందుకు కృతజ్ఞతగా హిజ్రాల సంఘం ఉరవకొండ సీఊని సర్కిల్ ఆఫీసులో సన్మానం చేశారు.

# పవన్ కళ్యాణ్ ఒక సన్యాసి

శ్రీశైలం సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)పవన్ కళ్యాణ్ ఆయనోక సన్యాసి. రాజకియపార్టీలు ఎవరు పెట్టిపా కూడ ఆయన అధికారంలోకి రావాలనుకుంటాడు. ఒకసారి తెలుగుదేశం, ఒకసారి బిజెపి, ఒకసారి కమ్యూనిస్ట్ పార్టీలతో పొత్తులు పెట్టుకుంటూ నేను ప్రశ్నించేవాడను అంటాడు . 2014 నుంచి 2019 వరకు ప్రశ్నించకుండ ఎక్కడ నిద్రపోయాడొ చెప్పాలని రాష్ట్ర రోడ్డు మరియు భవనలశాఖ మంత్రి శంకర్ నారాయణ శ్రీశైలంలో అన్నారు అంతకుముందు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న మంత్రి శంకర్ నారాయణకు ఆలయ ఈఓ లవన్న స్వాగతం పలికారు అనంతరం మంత్రి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయనా మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక ప్యాకేజీ వీరుడు ఆయనోకబుద్దిలేని సన్యాసి ఎదుటి పార్టీపై బరద చల్లడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. 2014 నుంచి 2019 వరకు ప్రశ్నించేవాడు ఎందుకు ప్రశ్నించలేదో చెప్పాలని మంత్రి శంకర్ నారాయణ ఆరోపించారు

# చెక్కర కర్మాగారాల నిర్వహణపై మంత్రి వర్గ ఉపసంఘం భేటీ

విజయవాడ రాష్ట్రంలోని చెక్కర కర్మాగారాల నిర్వాహణ , పునరుద్ధరణ ఇతర అంశాలపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశమైయారు,. న మంత్రులు కురసాల కన్నబాబు , బొత్స సత్యనారాయణ , మేకపాటి గౌతమ్ రెడ్డి , స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనమ్ మాలకొండయ్య , డైరెక్టర్ అఫ్ సుగర్స్ వెంకట్రావు తదితరులు హాజరయ్యారు. వర్చువల్ గా చెరకు ఫ్యాక్టరీలు, రైతుల సమస్యలపై మంత్రివర్గ ఉ పసంఘం భేటీ అయింది. చెక్కెర ఫ్యాక్టరీలలో చక్కెర అమ్మకాలు సహా ఉద్యోగాల జీతాల చెల్లింపు, వీఆర్ఎస్ అమలు, ఇతర సమస్యలపై ప్రధానంగా చర్చించారు. విజయదశమికి చెరకు రైతులు, చక్కెర ఫ్యాక్టరీలలోని ఉద్యోగుల జీతాల చెల్లింపులకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని మంత్రులు అన్నారు. హై కోర్టు నుంచి స్టే తీసుకువచ్చేందుకు కృషి చేసిన ఉన్నతాధికారులను అభినందించారు. చెరకు రైతులు, చక్కెర ఫ్యాక్టరీల ఉద్యోగుల జీతాల బకాయిలపై ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యమంత్రితో సమావేశమై ఆ తర్వాత అన్నింటిపై స్పష్టత తీసుకురావాలన్న యోచనలో మంత్రులు వున్నట్లు సమాచారం. టెండర్ అనంతరం , అక్టోబర్ 5 తర్వాత మరో భేటీకి మంత్రుల నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాదికి గానూ చోడవరం, తాండవ సహా పలు చక్కెర కర్మాగారాలకు సంబంధించిన బకాయిల మొత్తం రూ.70 కోట్లని వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు వెల్లడించారు. ఏటికొప్పాక, తాండవ ఫ్యాక్టరీల బకాయిల విలువే అత్యధికం. ఇప్పటికే రూ.72 కోట్లు చెల్లించినట్లు మంత్రులకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య వివరించారు. హైకోర్టు తీర్పుతో చెరకు రైతులకు మేలు జరిగిందని పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి అన్నారు. అక్టోబర్ 5వ తేదీ టెండర్ గురించి ఆరా తీసారు. చక్కెర ధర పెరిగిన నేపథ్యంలో వీలైనంత త్వరగా అమ్మకాల ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి కన్నబాబు అన్నారు. చక్కెర ఫ్యాక్టరీల ఇబ్బందులు, చెరకు రైతులు సమస్యలు, ఫ్యాక్టరీల ఉద్యోగుల జీతాల వంటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. చక్కెర అమ్మకాలు, వీఆర్ఎస్ స్కీమ్ అమలు సహా మంత్రివర్గ ఉపసంఘ నిర్ణయాలు ఆర్థిక శాఖతో ముడిపడి ఉన్నాయని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య వెల్లడించారు.

# గన్నవరంలో టీడీపీ రైతు కోసం కార్యక్రమం

గన్నవరం సెప్టెంబర్ 30 కృష్ణా జిల్లా గన్నవరం టి.డి.పి కార్యాలయం లో రైతు కోసం తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించారు. నాలుగు మండలలా నుండీ భారీ సంఖ్యలో టి.డి.పి కార్యకర్త లు,అభిమానులు తరలి వచ్చారు. తొలుత టి.డి.పి కార్యాలయం వద్ద టి.డి.పి నాయకులు,కార్యకర్తలు కలిసి జాతీయ రహదారి వెంట సమ్మేళనం గా ప్రదర్శన చేసుకుంటూ, నినాదాలు చేస్తూ ఎం.అర్.ఓ కార్యాలయం కి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా బచ్చుల అర్జునుడు, ఎం.ఎల్.సి అశోక్ బాబు పాల్గొన్నారు. ఎం.అర్.ఓ కార్యాలయం లో వినతి పత్రం డి. టి. కి అందజేశారు. బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రైతు లకి ఎం న్యాయం చేసేరు అని మండి పడ్డారు. రైతే రాజు అనే మాట పోయి ఆత్మ హత్యా లు చేసుకొనే పరిస్థి కి తీసుకు వచ్చిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే చెందుతుంది. రైతు పై వున్న ఈ 3 నల్ల చట్టాలు వెంటనే రద్దు చేయాలి అని డిమాండ్ చేసారు. రైతు కి మద్ధతు ధర ఇవ్వకుండా తగ్గించటం పై ఈ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ పనికి మాలిన ముఖ్యమంత్రి, ఈ ప్రభుత్వం అంతం అయ్యే రోజులూ దగ్గర పడ్డాయి అని హెచ్చరించారు

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

కంచికచర్ల సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)కంచికచర్ల మండలం దోనబండ క్రషర్ లో అనుమానాస్పద స్థితిలో మహేశ్వర శివ కృష్ణ (26) విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి కృష్ణా జిల్లా వీరులపాడు మండలం పొన్నవరం గ్రామానికి చెందిన మహేశ్వర శివకృష్ణ గా గుర్తించారు. శివ కృష్ణ దొనబండ కంకర క్రషర్ లో ఫోర్ మెన్ గా పనికి వెళుతుంటాడు. విద్యుత్ షాక్ తో చనిపోయాడని క్రషర్ నిర్వాహకులు చెబుతున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు స్నేహితులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ సంఘటనతో వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# క్లీన్ ఇండియా క్లీన్‌ఆంధ్ర ప్రదేశ




చిత్తూరు,సెప్టెంబర్ 30 ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల మానవ మనుగడకే ఇబ్బంది వస్తుందని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నివారించడం కోసం నెల రోజుల పాటు నెహ్రూ యువ కేంద్ర ఆద్వర్యంలో నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని జిల్లాలో 10080 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి నిర్మూలించాలని జాయింట్ కలెక్టర్ (ఆసరా) రాజశేఖర్ అన్నారు. క్లీన్ ఇండియా, క్లీన్ ఆంధ్రప్రదేశ్ కు సంబందించి అవగాహన కార్యక్రమం గురువారం ఉదయం డి.ఆర్.ఓ సమావేశ మందిరంలో నిర్వహించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం మార్చి 12 న నిర్వహించుకున్నామని ఇందులో భాగంగా క్లీన్ ఇండియా, క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని అక్టోబర్ 2 నుండి 31 వరకు వివిధ కార్యక్రమాలను వివిధ సంస్థలు కార్యాలయాలు సమన్వయంతో చేపట్టి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 10,080 కేజీల ప్లాస్టిక్ వేస్ట్ ను సేకరించి నిర్మూలించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం ప్రారంబించనున్నారని, ఈ కార్యక్రమంలో క్లీన్ ఇండియా కూడా చేపట్టాలని ఇందులో భాగంగా అక్టోబర్ 2 వ తేదీన ఎన్.వై. కె ఆద్వర్యంలో ప్లాస్టిక్ వేస్ట్ ను సేకరించాలన్నారు. అదే విధంగా 2, 3 వ తేదీలలో ప్రార్ధన స్థాలాలలో4,5 వ తేదీలలో కార్పొరేట్ సెక్టార్లు6,7 వ తేదీలలో క్రీడా కారులు8,9 వ తేదీలలో రైల్వే సిబ్బంది10 వ తేదీన పోలీసులు, మీడియా సిబ్బంది11,12 వ తేదీలలో రాజకీయ నాయకులు13,14 వ తేదీలలో స్వచ్ఛంద సంస్థలు18,19 వ తేదీలలో వ్యాపార సంస్థలు20,21 వ తేదీలలో మహిళా గ్రూపులు22,23 వ తేదీలలో విధ్యా సంస్థలు23 వ తేదీన ఫారెస్ట్ సిబ్బంది25, 26 వ తేదీలలో విద్యా సంస్థలు, ఫారెస్ట్ సిబ్బంది27, 28 వ తేదీలలో టెలికామ్ మరియు పోస్టల్ సిబ్బంది29,30 వ తేదీలలో ప్రభుత్వ రంగ సంస్థలు31 వ తేదీన నెహ్రూ యువ కేంద్ర మరియు ఎన్.ఎస్.ఎస్ సిబ్బంది చెత్తను సేకరించి గ్రామీణ ప్రాంతాలలో అయితే ఎస్.డబ్ల్యూ.పి.సి ల వద్ద చేర్చాలని పట్టణ ప్రాంతంలో మునిసిపల్ సిబ్బంది కి సమాచారం ఇచ్చి చేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల వారు సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్లాస్టిక్ లేకుండా చూసే బాధ్యత తీసుకోవాలన్నారు. వాలంటీర్ల నుండి అధికారుల వరకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనార్ధాల గురించి అందరికీ వివరించాలని అన్నారు. నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ ప్రదీప్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జె.సి (ఆసరా) తో పాటు డి.ఆర్.ఓ మురళి, జెడ్పీ.సి.ఈ.ఓ ప్రభాకర్ రెడ్డి, డి.పి.ఓ దశరధ రామి రెడ్డి, డి.ఆర్.డి.ఎ.పి.డి తులసి, మెప్మా పి.డి రాదమ్మ, నగర పాలక కమిషనర్ విశ్వనాధ, స్పోర్ట్స్ అథారిటీ సయ్యద్, డి.ఎస్.పి.సి.సి.ఎస్ .శ్రీనివాస మూర్తి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎంపీల రైల్వే భేటీ

విజయవాడ సెప్టెంబర్ 30 ఏపీ ఎంపీలతో రైల్వే జీఎం సమావేశం ముగిసింది. రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్ట్ ల పై మా ప్రతిపాదనలు రైల్వే జీఎం అందజేసాము. ఆర్థికం గా ఇబ్బందులు ఉన్నా పనులు ఆపవద్దని కోరాము. రైల్వే జోన్ విషయం లో సానుకూల నోట్ పంపాలని చెప్పాము. కొవ్వూరు– భద్రాచలం రూట్ పై కూడా చర్చించాము. నడికుడి – శ్రీకాళహస్తి పనులు పూర్తి చేయాలని కోరాము. కోనసీమ లో ఎప్పటి నుంచో పెండింగ్ ఉన్న అంశాలను అయన దృష్టికి తెచ్చాము ఆర్వోబీల ఆర్థిక భారం రాష్ట్రం పై వెయ్యవద్దని కోరాము. రైల్వే ల ప్రైవేటీకరణ పై మా విధానం సీఎంతో మాట్లాడి చెపుతాం. లెవల్ క్రాసింగ్ గేట్ల మూసివేత మా అభ్యంతరాలు చెప్పామని అన్నారు.అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ రాష్ట్రం లో ఆర్వోబీల కోసం 534 కోట్లు కావాలని కేంద్రాన్ని నేను కోరాను. రాష్ట్రం భరించాల్సిన ఈ మోతాన్ని కేంద్రం ఇవ్వాలని కోరాము. నా ప్రతిపాదనను కేంద్రం పరిశీలిస్తోంది. మరో ఎంపీ వంగా గీత మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రం లో

ఫండ్స్ లేక 4 ఆర్వోబీలు లు పెండింగ్ లో ఉన్నాయి. ఆర్వోబీల నిర్మాణ ఆర్థిక భారం రాష్ట్రాలు భరించలేవని అన్నారు.రాజ్యసభ సభ్యుబు పిల్లి సుభాష్ చంద్ర బోస్ మాట్లాడుతూ మీరు నిధులు ఇవ్వలేదు కాబట్టి మేము చెయ్యం అని రైల్వే చెప్పకూడదని అన్నారు.టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ మాట్లాడుతూ బ్యూటిఫికేషన్ మాత్రమే కాదు.....సౌకర్యాలు ఇవ్వాలని కోరాను. నడికుడి – శ్రీకాళహస్తి 309. కిమీ లైన్ పనులు ఆగిపోయింది. 1351 కోట్లు రాష్ట్ర వాటా ఇవ్వక పోవడం వల్లనే నడికుడి – శ్రీకాళహస్తి ఆగిపోయింది. కడప – బెంగుళూరు పనులు పెండింగ్ లో ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడమే కారణం. కోటిపల్లి – నర్సాపూర్ పనులు ఆగిపోవడానికి రాష్ట్ర వాటా ఇవ్వక పోవడమే కారణం. రాష్ట్ర వాటా గా ఈ ప్రాజెక్ట్ లో 2.69 కోట్లు మాత్రమే డిపాజిట్ చేశారు. రాష్ట్రం నిధులు ఇవ్వక పోవడం చిత్తశుద్ధి లేకపోవడం గా చూడాలి. రాష్ట్రం లో 11 ఆర్వోబిలు మంజూరు అయ్యాయి...అయితే ఫైనల్ స్టేజ్లో ఉన్న ఈ పనులు రాష్ట్ర వాటా ఇవ్వక ఆగిపోయాయి. గుంటూరు – గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్ట్ కు ఆర్థిక కష్టాలే కారణమని అన్నారు.

# అక్టోబరు నెలలో తిరుమలలో విశేష పర్వదినాలు

తిరుమల, మా ప్రతినిధి, సెప్టెంబర్ 30,కలియుగ వైకుంఠమైన తిరుమలలో అక్టోబరు నెలలో విశేష పర్వదినాలు ఇలా ఉన్నాయి.

- అక్టోబరు 2న గాంధీజయంతి.
- అక్టోబరు 6న మహాలయ అమావాస్య.
- అక్టోబరు 7 నుండి 15వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- అక్టోబరు 13న దుర్గష్టమి.
- అక్టోబరు 15న విజయదశమి.
- అక్టోబరు 16న శ్రీవారి బ్యాక్ సవారీ ఉత్సవం.
- అక్టోబరు 28న శ్రీ తిరుమలనంబి ఉత్సవారంభం.

# శ్రమదానం ఎవ్వరూ ఆపలేరు

విజయవాడ, సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్) జనసేన పార్టీ ఎల్లుండి తలపెట్టబోయే రోడ్ల మరమత్తుకు చేసే శ్రమదానం కార్యక్రమాని ఎవ్వరూ అడ్డుకోలేరని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఇవాళ ఆయన శ్రమదానం అంశం మీద టీవీ9తో మాట్లాడారు. “మంచి పని చేస్తున్నాం, ఎందుకు అడ్డుకుంటారు? ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు చేయట్లేదు కాబట్టే మేము ముందుకొచ్చాము.” అని ఆయన అన్నారు.కడప జిల్లా బుద్వేల్ ఉప ఎన్నిక అభ్యర్థి పై సాయంత్రం లోగా ప్రకటన చేస్తామని నాదెండ్ల మనోహర్ చెప్పారు. రెండు నెలలుగా బీజేపీ జనసేన అంతర్గత సమావేశాల్లో ఈ విషయం పై చర్చించామని వెల్లడించారు. ఇరు పార్టీలు ఒక అంగీకారానికి వచ్చి పార్టీ అభ్యర్థిని ఉమ్మడిగా ప్రకటిస్తామని చెప్పారు. ఇలా ఉండగా, తూర్పు గోదావరి జిల్లాలో అక్టోబర్ 2న పవన్ కళ్యాణ్ చేయబోయే శ్రమదానానికి అనుమతి నిరాకరించారు అధికారులు.కాగా, కాటన్ బ్యారేజీపై అక్టోబర్ 2వ తేదీన శ్రమ దానానికి ప్లాన్ చేసింది జనసేన. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నందున వాటిని బాగు చేసి నిరసన తెలపాలని ప్రకటించింది. అయితే శ్రమదానానికి అనుమతి లేదని ప్రకటించారు ఇరిగేషన్ ఎస్ఈ. కాటన్ బ్యారేజీ రోడ్ ఆర్ అండ్ బి పరిధిలోకి రాదని స్పష్టం చేశారు.మానవతా దృక్పథంతో ప్రజల రాకపోకలకు అనుమతి ఇస్తున్నామని చెప్పారు. సరైన సాంకేతిక పరిజ్ఞానం లేకుండా గుంతలను పూడ్చితే బ్యారేజీకి నష్టం కలుగుతుందన్న, కాబట్టి అనుమతి కుదరదని స్పష్టం చేశారు. మరోవైపు బ్యారేజీపై శ్రమదానం చేసి తీరతామని చెబుతున్నారు జనసేన కార్యకర్తలు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఆజాదీ కా అమృతోత్సవం కార్యక్రమం



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 30,( విభారె) -కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఆజాదీ కా అమృతోత్సవం కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ క్రిష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ఎమ్మిగనూరు మునిసిపాలిటి మున్సిపల్ కమిషనర్ క్రిష్ణ ఆధ్వర్యంలో టి పి ఆర్ ఓ మోహన్ పాల్గొని పట్టణంలోని వివిధ ప్రభుత్వ హైస్కూలు నుండి వచ్చిన విద్యార్థులు, విద్యార్థినిలతో స్వాతంత్ర సమరయోధులు యొక్క విషయాలను స్మరించుకుంటూ నినాదాలు చేస్తూ,వైస్సార్ సర్కిల్ మీదుగా సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ గా బయలు దేరి,సోమప్ప సర్కిల్ లో విద్యార్థులచే మానవహారంగా ఏర్పడి స్వాతంత్ర సమరయోధుల విషయాలను,ఆజాదీ కా అమృతోత్సవం కార్యక్రమం ను ప్రజలకు చాటి చెప్పారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ క్రిష్ణ, టి పి ఆర్ ఓ మోహన్ సార్ లు కార్యమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఆజాదీ కా అమృతోత్సవం కార్యక్రమంను దిగ్విజయం చేసిన హైస్కూల్ హెడ్ మాస్టర్స్ కు, పారిశుద్ధ్య కార్యదర్శులు,పీహెచ్ మేస్త్రీలు పబ్లిక్ హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు ఇందుకు సహకరించిన టువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు

## అక్టోబరు నెలలో తిరుమలలో విశేష పర్వదినాలు

తిరుమల, సెప్టెంబర్ 30,కలియుగ వైకుంఠమైన తిరుమలలో అక్టోబరు నెలలో విశేష పర్వదినాలు ఇలా ఉన్నాయి.- అక్టోబరు 2న గాంధీజయంతి.- అక్టోబరు 6న మహాలయ అమావాస్య.- అక్టోబరు 7 నుండి 15వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు- అక్టోబరు 13న దుర్గష్టమి. - అక్టోబరు 15న విజయదశమి.- అక్టోబరు 16న శ్రీవారి బ్యాక్ సవారీ ఉత్సవం.- అక్టోబరు 28న శ్రీ తిరుమలనంబి ఉత్సవారంభం.



## విజయవాడ లోని ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ ( రైల్వే కార్యాలయంలో) దక్షిణమధ్య రైల్వే సమీక్ష సమావేశంలో పాల్గొన్న

### నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి



నంద్యాల సెప్టెంబర్ 30,( విభారె)- ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ ( రైల్వే కార్యాలయంలో) దక్షిణమధ్య రైల్వే సమీక్ష సమావేశంలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి.గురువారం విజయవాడ లోని, ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ ( రైల్వే కార్యాలయంలో) దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గజానన్ మాల్యా గారి ఆధ్వర్యంలో జరిగిన రైల్వే సమావేశంలో.నంద్యాల నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పొచా బ్రహ్మానంద రెడ్డి గారు హాజరై .. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, గుంటూరు మరియు గుంతకల్లు డివిజన్ లోని పలు సమస్యలను రైల్వే జీఎం గారికి వివరించారు.దక్షిణ మధ్య రైల్వే శాఖ వారి దృష్టికి తీసుకువెళ్లిన అంశాలు. 1. నంద్యాల -తిరుపతి రైలు ఏర్పాటు కొరకు అంగికరించడమైనది. 2.నంద్యాల రైల్వే స్టేషన్లో గల గూడ్స్ షెడ్ జిందాల్ కంపెనీ లోడింగ్ పాయింట్ ని నందిపల్లి లేక పాణ్యం నకు మార్చుటకు సానుకులంగ స్పందించారు. 3.నంద్యాల రైల్వే స్టేషన్ లో గల దక్షిణ ద్వారానికి టిక్కెట్ కౌంటర్ ఏర్పాటుకు సానుకులంగా స్పందించారు. 4.త్వరలో నంద్యాల రైల్వేస్టేషన్ నందు రైల్వే కోచ్ల నందు మరియు డెమో రైలు నందు నీరు పట్టే ప్రక్రియ మొదలు కానుంది.రైల్వే స్టేషన్ లో అమాలీలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు కార్మికులు కోరుతున్నారు. జిందాల్ కంపెనీ లోడింగ్ వల్ల కొన్ని కుటుంబాలు బతుకుదెరువు కొన సాగి స్తున్నారు. అటువంటి వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## తెలుగు దేశం పార్టీ కి యువతే వెన్నెముక

### టీడీపీ ఇంచార్జ్ .పాలకుర్తి తిక్కరెడ్డి





మంత్రాలయంసెప్టెంబర్ 30,( విభారె) : రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రావడానికి యువతష ముందు అడుగు వేయాలని మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి అన్నారు. మంత్రాలయం నియోజకవర్గం లోని కౌతాళం మండలంలోని గోతులదోడ్డి గ్రామనికి చెందిన చూడి శివమూర్తి కి తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి గా నియమించడంతో టి యన్ యస్ ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు అధ్వర్యంలో మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి గారిని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారుని తెలుగు యువత జిల్లా ప్రదాన కార్యదర్శి ×పాలకుర్తి దివాకర్ రెడ్డి గారు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో యువత మొత్తం తెలుగు దేశం పార్టీ అధికారం లోకి తేవడానికి కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. మన నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో అనేక పదువులు ఇచ్చినందుకు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. టి యన్ యస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నియమితులైన చూడి శివ మూర్తి మాట్లాడుతూ నాకు రాష్ట్ర స్థాయి లో పదవి ఇచ్చినందుకు మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి గారికి రుణపడి వుంటానాని మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ గెలుపు కోసం పని చేసానని టీడీపీ పార్టీకి నేను చేసిన సేవలు గురించిన నాయకులు మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి తిక్కారెడ్డి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ,తెలుగు యువత జిల్లా ప్రదాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోతులదోడ్డి సర్పంచ్ లక్ష్మీ గోవింద్ తిప్పలదోడ్డి సర్పంచ్ మల్లయ్య మైనారిటీ జిల్లా కార్యదర్శి రహ్మాన్ యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి సల్మాన్ రాజు తెలుగు యువత పులి గోట్టయ్య ఏరిగేరి శ్రీరాములు రామంజి నాగరాజు మొనేష్ రీషి నరసింగప్ప లక్ష్మయ్య రఘు దుర్గ ప్రసాద్ హనుమేష్ సునిల్ తిప్పలదోడ్డి ఈరన్న , సూగూరు నాగేశ్ , పాండు తదితరులు పాల్గొన్నారు

## అందరి సహకారంతో కర్నూలు జిల్లాను అభివృద్ధి చేస్తా

### రాంపురం రెడ్డి సోదరులకు జిల్లా పరిషత్ చైర్మన్ మల్కీ వెంకటసుబ్బారెడ్డి

. మంత్రాలయం సెప్టెంబర్ 30,( విభారె) : అందరి సహకారంతో కర్నూలు జిల్లాను అభివృద్ధి చేస్తానని నూతనంగా ఎన్నికైన కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం నియోజకవర్గం రాంపురం రెడ్డి సోదరులైన పెద్దాయన ఎమ్మిగనూరు ఆర్టీసి డిపో. ఎంప్లాయిస్ యూనియన్



గౌరవ అధ్యక్షులు వై. సీతారామిరెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారిని జిల్లా పరిషత్ చైర్మన్ మల్కి వెంకట సుబ్బారెడ్డి రాంపురం గ్రామంలో రెడ్డి సోదరులను మర్యాద పూర్వకంగా కలిశారు.. ముందుగా ఇరువురికి బోకే అందజేసి శాలువ కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ యంపీడీఓ .రాధ, వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు భీమిరెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు బ్రెడ్లు మరియు పండ్లు పంపిణీ

తుగ్గలిసెప్టెంబర్ 30,( విభారె) : జేమ్స్ ఇండియన్ ఇవాంజిలికల్ చర్చ్,ఎద్దులదొడ్డి యొక్క 17వ వార్షికోత్సవం సందర్భంగా తుగ్గలి మండల పరిధిలోని ఎద్దుల దొడ్డి గ్రామంలో పాస్టర్ జి.పాల్ మరియు సంఘస్తులు వృద్ధులకు బ్రెడ్ లు మరియు పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రస్తుతం డెంగ్యూ మరియు మలేరియా వ్యాధులు అధికంగా వ్యాప్తి చెందుతుండడంతో గ్రామంలోని వృద్ధులకు దోమ తెరలను పంపిణీ చేశారు.అనంతరం చర్చి యందు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఎటువంటి ఆటంకాలు మరియు ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలు మంచి ఆరోగ్యంతో సమాజంలో శాంతియుతంగా జీవించాలని ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జి.పాల్,సంఘస్తులు మరియు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## వల్గర్ ఆంటీ కామెంట్స్ కు జెన్నీ రియాక్షన్



సోషల్ మీడియాలో సెలబ్రెటీలను ట్రోల్ చేయడం అనేది చాలా సాదారణ విషయం. కొన్ని ట్రోల్స్ శృతి మించుతూ ఉంటాయి. కొందరు హద్దులు మీరు ట్రోల్స్ చేయడం.. కామెంట్స్ చేయడం చేసిన సమయంలో సెలబ్రెటీలు వారి ట్రోల్స్ కు కాస్త ఘాటుగానే స్పందిస్తారు. జెనిలియాను ఒక నెటిజన్ వల్గర్ ఆంటీ అంటూ కామెంట్ చేశాడు. జెనీలియా గురించి అతడి కామెంట్ తాజాగా ఒక టాక్ షో లో ప్రస్తావనకు వచ్చింది. ఆ ట్రోల్స్ చేసిన వ్యక్తికి చాలా సీరియస్ గానే జెనీలియా సమాధానం ఇచ్చింది. సోషల్ మీడియాలో బ్యాడ్ కామెంట్స్ కు జెనీలియా పెద్దగా రెస్పాండ్ అవ్వదు. కాని ఈసారి మాత్రం జెనీలియా చేసిన వ్యాఖ్యలు కాస్త చర్చనీయాంశం అయ్యాయి. జెనీలియాలో మరో యాంగిల్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.జెనీలియా మరియు రితేష్ దేశ్ ముఖ్ లు కలిసి నటుడు అర్బాజ్ ఖాన్ హోస్ట్ చేస్తున్న పించ్ టాక్ షో లో పాల్గొన్నారు. ఈ షో లో చాలా ఇంట్రెస్టింగ్ విషయాలను సెలబ్రెటీలతో మాట్లాడించడం.. చర్చించడం చేస్తున్నారు. సోషల్ మీడియాలో సెలబ్రెటీల గురించి వచ్చే ట్రోల్స్ మరియు కామెంట్స్ ను కూడా ఈ షో లో అర్బాజ్ ఖాన్ చర్చించడం జరుగుతుంది. ఎప్పుడు స్పందించని విషయాలకు కూడా సెలబ్రెటీలు అర్బాజ్ ఖాన్ షో లో స్పందిస్తారు. తాజాగా జెనీలియా మరియు రితేష్ లు కలిసి వెళ్లిన ఎపిసోడ్ లో పలు ఆసక్తికర విషయాలను ఆయన అడిగినట్లుగా తెలుస్తోంది. అందులో భాగంగా ఒక ఈవెంట్ లో భాగంగా రితేష్ దేశ్ ముఖ్ హీరోయిన్ ప్రీతి జింటా చేతులను ముద్దాడాడు. జెనీలియా అక్కడే ఉండి.. చాలా సీరియస్ గా చూస్తూ ఉంది. అప్పట్లో ఈ వీడియో చాలా వైరల్ అయ్యింది.ఆ వీడియోను కొనసాగిస్తూ కొందరు ఆ తర్వాత ఇద్దరికి గొడవ అయ్యింది.. రితేష్ ను ఇంటికి వెళ్లిన తర్వాత జెనీలియా కొట్టింది అంటూ ఒక వీడియోను కూడా అర్బాజ్ ఖాన్ చూపించాడు. ఆ వీడియోకు ఒక నెటిజన్ స్పందిస్తూ.. సిగ్గు లేదా వల్గర్ ఆంటీ.. ఎప్పుడు ఓవర్ యాక్టింగ్ చేస్తూ ఉంటావు. అది నీ మొహానికి అస్సలు సూట్ అవ్వదు అంటూ కామెంట్స్ పెట్టాడు. సోషల్ మీడియాలో వచ్చిన కామెంట్స్ కు జెనీలియా ఈ షో ద్వారా స్పందిస్తూ.. ఎవరైతే ఈ కామెంట్ చేశాడు పాపం అతడి ఇంట్లో పరిస్థితులు బాగున్నట్లుగా లేవు. అందుకే ఇలా మాట్లాడుతున్నాడు. భాయ్ జాన్ మీ ఇంట్లో అంతా బాగున్నారని నేను ఆశిస్తున్నాను అంటూ అతడి గూబ పగిలి పోయింతగా కౌంటర్ ఇచ్చింది. సోషల్ మీడియాలో ఇలాంటి కామెంట్స్ కామన్.. పట్టించుకోనక్కర్లేదు అంటూ రితేష్ దేశ్ ముఖ్య అన్నాడు.

## బుడ్డ తేజా సీనియర్ లను చూసి నేర్చుకోబ్బా..!

చిరంజీవి.. బాలకృష్ణ ఇంకా ఇతర సీనియర్ లు 1980 మరియు 90 ల్లో ఒక్కో ఏడాదికి అయిదు నుండి పది అంతకు మించిన సినిమాలను చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన దాఖలాలు ఉన్నాయి. కాని సినిమా బడ్జెట్ పెరగడం తో పాటు ఇతర కారణాల వల్ల సినిమాల సంఖ్య ను హీరోలు తగ్గించారు. ఒకప్పుడు స్టార్ హీరోలు



ఏడాదికి చాలా సినిమాలు చేసేవారు. కాని ఇప్పుడు యంగ్ స్టార్ హీరోలు ఏడాదికి ఒకటి రెండు సినిమాలు మాత్రమే చేస్తూ వచ్చారు. ఈమద్య కాలంలో హీరోల ఆలోచన తీరు మారింది. ఒకేసారి రెండు మూడు సినిమాలు చేస్తున్నారు కాని ఒకటి రెండు ఏళ్ల ముందు వరకు ఒక సమయంలో ఒకే సినిమాను చేస్తూ ఏడాదికి ఒకటి అర సినిమాలను మాత్రమే విడుదల చేస్తూ వచ్చారు. ఎట్టకేలకు స్టార్ హీరోలు కూడా ఏడాదిలో కనీసం రెండు సినిమాలు అయినా విడుదల చేయాలనే పట్టుదలకు వచ్చారు. ఇక ఇతర యంగ్ హీరోలు మాత్రం సాధ్యం అయినన్ని ఎక్కువ సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నారు.నాని.. సాయి ధరమ్ తేజ్.. శర్వా.. నితిన్.. నాగచైతన్య వంటి యంగ్ హీరోలు ఏడాదికి రెండు మూడు సినిమాల చొప్పున ప్లాన్ చేస్తున్నారు. కరోనా కారణంగా చాలా గ్యాప్ వచ్చిన నేపథ్యంలో వచ్చే ఏడాదిలో రెండు మూడు సినిమాలను విడుదల చేయాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కాని మెగా ఫ్యామిలీ నుండి ఉప్పెన సినిమా తో అరంగేట్రం చేసిన వైష్ణవ్ తేజ్ బాబు మాత్రం మెల్లగా సినిమాలను చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఉప్పెన సినిమా విడుదలకు ముందే కొండ పొలం సినిమాను ముగించిన వైష్ణవ్ తేజ్ వావ్ చాలా స్పీడ్ గా సినిమాలు చేసేలా ఉన్నాడే అని అంతా భావించారు. కాని అతడు మూడవ సినిమాకు చాలా గ్యాప్ తీసుకున్నాడు. ఇటీవలే గిరీశయ్య దర్శకత్వంలో ఆ సినిమా ప్రకటన వచ్చింది. ఇక నాల్గవ సినిమా ప్రకటన మాత్రం ఎప్పుడు అనేది తెలియడం లేదు. గిరీశయ్య దర్శకత్వంలో చేస్తున్న సినిమా ముగించే వరకు నాల్గవ సినిమాను తేజూ ప్రకటించడా అంటూ కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఒకేసారి రెండు మూడు సినిమాలు చేయాల్సిన యంగ్ హీరో ఒకదాని తర్వాత ఒకటి అన్నట్లుగా ఉండటం బాగా లేదని కొందరు మెగా అభిమానులతో పాటు సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉప్పెన సినిమా తో వైష్ణవ్ తేజ్ స్టార్ అయిన విషయం అందరికి తెల్సిందే. ఆ స్టార్ డమ్ ను ఉపయోగించుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ మరిన్ని సక్సెస్ లు దక్కించుకుంటే కెరీర్ లో దూసుకు పోవచ్చు. కాని వైష్ణవ్ తేజ్ మాత్రం కొత్త వారితో మళ్లీ సినిమాను చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు. టాలీవుడ్ లో దర్శకుడిగా మంచి గుర్తింపు పొందిన వారు ఎవరైనా వచ్చి కథ చెప్తారా అంటూ ఎదురు చూస్తున్నాడు. కాని సీనియర్ స్టార్ డైరెక్టర్స్ అంతా కూడా ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. కనుక తన తోటి యంగ్ హీరోలు కొత్త పాత అనే తేడా లేకుండా మంచి కథలు ఎంపిక చేసుకుంటూ వరుసగా సినిమాలు చేస్తుండటం చూసి నేర్చుకోవాలంటూ వైష్ణవ్ తేజ్ కు నెటిజన్స్ సూచిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ ల కోసం చూస్తే ఏడాదికి కనీసం ఒక్క సినిమాను కూడా చేసే అవకాశం ఉండదని.. అందుకే వరుసగా సినిమాలు చేసేందుకు కొత్త వారిని ఎంపిక చేసుకోవాలని అభిమానులు సైతం సూచిస్తున్నారు.

## ఆ రెండు ప్లాప్ లు నేను చేసినవి కాదు



'వెన్నెల' సినిమాతో ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు దేవ కట్టా. ఆ సినిమా మంచి కమర్షియల్ ఎంటర్ టైనర్ గా నిలిచి సక్సెస్ ను దక్కించుకుంది. మొదటి సినిమా తర్వాత దాదాపు అయిదు సంవత్సరాలు గ్యాప్ తీసుకున్న దర్శకుడు దేవ కట్టా 2010 సంవత్సరంలో ప్రస్థానం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడంతో పాటు ఎన్నో అవార్డులు రివార్డులు దక్కించుకుంది. అయితే సినిమా కమర్షియల్ గా మాత్రం ఆడలేదు. కమర్షియల్ ఎలిమెంట్స్ లేక పోవడం వల్లే ప్రస్థానవం వంటి మంచి సినిమాకు వసూళ్లు రాలేదు అంటూ చాలా మంది అనుకున్నారు. ప్రస్థానం సినిమాను కాస్త కమర్షియల్ యాంగిల్ లో తీసి ఉంటే ఖచ్చితంగా దర్శకుడు ఇప్పుడు టాప్ లో ఉండేవాడు అంటూ అప్పట్లో చాలా మంది అనుకున్నారు. అందుకే ఆయన తదుపరి సినిమా విషయంలో కమర్షియల్ ఎలిమెంట్స్ ను జొప్పించేలా ఆయన్ను చాలా మంది ప్రేరేపించారు. ప్రస్థానం తర్వాత నాలుగు ఏళ్లకు ఆటోనగర్ సూర్య సినిమాతో దేవ కట్టా వచ్చాడు. నాగ చైతన్య హీరోగా నటించిన ఆ సినిమా కొన్ని కారణాల వల్ల చాలా ఆలస్యం అయ్యింది. దానికి తోడు ఒక సీరియస్ స్టోరీకి సిల్లీ కామెడీ జోడించే ప్రయత్నం చేయడంతో సినిమా మొదటికే మోసం వచ్చినట్లుగా ప్లాప్ అయ్యింది.ఆటో నగర్ సూర్య సినిమా ఇతరుల ప్రేరణ తో తీసింది అని.. తాను ఇతరులు బలవంతం చేయడం వల్ల కామెడీని పెట్టాల్సి వచ్చిందని దేవ కట్టా తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. తన ఐడియా ప్రకారం ఆ సినిమాను చేయలేదు అంటూ నిర్మొహమాటంగా చెప్పేశాడు. ఆ తర్వాత చేసిన సినిమా కూడా తన ప్రమేయం లేకుండా పూర్తి అయ్యిందని అన్నాడు. మంచు విష్ణు హీరోగా నటించిన డైనమైట్ కు దేవ కట్టా దర్శకత్వం అంటూ టైటిల్ కార్డ్ వేశారు. తమిళ మూవీకి రీమేక్ గా ఈ సినిమా రూపొందింది. దేవ కట్టాకు రీమేక్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది అంటూ అప్పట్లో కొందరు కామెంట్స్ చేశారు. తాజాగా ఆ విషయం గురించి రిపబ్లిక్ మూవీ ప్రమోషన్ సందర్భంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. డైనమైట్ సినిమాకు నేను వర్క్ చేసింది కేవలం 8 రోజులు మాత్రమే. షూటింగ్ స్పాట్ కు వెళ్లింది నేను 8 రోజులే.

## ప్రముఖ న్యూస్ ఏజెన్సీపై విరుచుకుపడిన టీమిండియా ఆటగాడు

మరో ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల(రహానే, పుజారా)తో కలిసి టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లిపై బీసీసీఐకి ఫిర్యాదు చేశాడని, కోహ్లి టీ20 సారధ్య బాధ్యతల నుంచి తప్పుకోవడానికి పరోక్ష కారకుడని గత కొద్ది రోజులుగా మీడియాలో వివిధ కథనాలు ప్రచారంలో ఉన్న నేపథ్యంలో టీమిండియా స్టార్ స్పిన్నర్ రవి చంద్రన్ అశ్విన్ తొలిసారి స్పందించాడు. కోహ్లి ఎపిసోడ్‌లో తన ప్రమేయం ఏమాత్రం లేదని వివరణ ఇచ్చాడు. ఈ విషయమై బీసీసీఐ కోశాధికారి అరుణ్



ధుమాల్ ఇదివరకే స్పష్టతనిచ్చిన విషయాన్ని ప్రస్తావించాడు. అసత్య కథనాలు ప్రసారం చేసి టీమిండియా అభిమానులను తప్పుదోవ పట్టించరాదని ఓ ప్రముఖ వార్తా సంస్థపై విరుచుకుపడ్డాడు. ఫేక్ న్యూస్ అనే హ్యాండిల్ కోసం వెతుకుతున్నానని, అది పేరు మార్చుకుని ఓ ప్రముఖ న్యూస్ ఏజన్సీగా మారిందని, అలాంటి వార్తా సంస్థల్లో ప్రసారమయ్యే నిరాధారమైన కథనాలను బేస్ చేసుకుని మరిన్ని వార్త సంస్థలు కట్టుకథలు అల్లుతున్నాయని తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో రాసుకొచ్చాడు. కాగా, ప్రతిష్ఠాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్‌లో కోహ్లి అసమర్ధత వల్లే టీమిండియా ఓడిపోయిందని.. ఈ విషయాన్ని అశ్విన్ సహా రహానే, పుజారాలు బీసీసీఐ కార్యదర్శి జై షాకు ఫోన్ చేసి మరీ ఫిర్యాదు చేశారని ఓ టాప్ న్యూస్ ఏజెన్సీ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనంపై అశ్విన్ తనదైన స్టైల్‌లో విరుచుకుపడ్డాడు. అదంతా ఫేక్ న్యూస్ అంటూ కొట్టిపారేశాడు. సదరు న్యూస్ ఏజెన్సీని ట్రోల్ చేశాడు.

## డ్రా అనుకున్న దశలో సూపర్ గోల్.. షర్ట్ విప్పి రచ్చరచ్చ

పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో సూపర్ గోల్‌తో మెరిశాడు. మాంచెస్టర్ యునైటెడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రొనాల్డో ఆట ఐదు నిమిషాల్లో ముగుస్తుందనగా గోల్‌తో మెరిసి జట్టుకు విజయం అందించాడు. అనంతరం షర్ట్ విప్పిన రొనాల్డో గ్రౌండ్ మొత్తం కలియదిరుగుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. చాంపియన్స్‌లీగ్‌లో భాగంగా ఓల్డ్ ట్రాఫర్డ్ వేదికగా విల్లార్ రియల్‌తో జరిగిన మ్యాచ్‌లో మాంచెస్టర్ యునైటెడ్ 2-1 తేడాతో గెలుపొందింది. కాగా ఆట 53వ నిమిషంలో పాకో అల్కాసర్ తొలి గోల్ కొట్టి యునైటెడ్‌ను ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. అయితే ఏడు నిమిషాల వ్యవధిలో విల్లార్ రియల్ ఆటగాడు అలెక్స్ టెల్లిస్ గోల్ చేసి స్కోరును సమం చేశాడు.ఇక చివరివరకు మరో గోల్ రాకపోవడంతో మ్యాచ్ డ్రా అయితుందని అంతా భావించారు. విల్లార్ రియల్ గోల్‌కీపర్ యునైటెడ్ ఆటగాళ్లు గోల్ కొట్టకుండా చక్కగా నిలువరిస్తున్నాడు. అయితే రొనాల్డో ఇక్కడే మ్యాజిక్ చేశాడు. 45 డిగ్రీల కోణంలో రొనాల్డో హెడర్‌తో కొట్టిన బంతి నేరుగా గోల్ పోస్ట్‌లోకి దూసుకెళ్లింది. ఇంకేముంది రొనాల్డో తన సంబరాలను షురూ చేశాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**